



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి : 04 సంచిక : 295 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 26-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/




# 100కోట్లు వద్దన్నాం

**-విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం**
**-ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం**
**-స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి**

స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. 2లో

## ఈ సమావేశాలు అత్యంత కీలకం: ప్రధాని మోడీ



ఢిల్లీ: శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. ఈ సమావేశాలు అత్యంత కీలకమన్నారు.

## వికలాంగుల పింఛన్ రూ.6 వేలు చేయాలి

**-నేడు జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు**
**-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వెల్లడి**



హైదరాబాద్, నవంబరు 24 : వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచి, అందించాలని ప్రభుత్వాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ విషయమై సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ?ధర్నాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. 2లో

## ఈ 100 కోట్లు సరే.. ఆ 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పండి



తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని వాపస్ చేస్తూ సీఎం రేవంత్ నిర్ణయంపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రూ.100 కోట్లు సరే.. దావోస్‌లో అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2లో




## తిరుమల కల్తీ నెయ్యి వివాదంపై కొనసాగుతోన్న సిట్ దర్యాప్తు

తిరుమల: తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వివాదంపై గత రెండు రోజులుగా తిరుమలలో సిట్ దర్యాప్తు కొసాగుతోంది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అధికారులతో కలిసి ఇటీవల ఏర్పాటు చేసిన సిట్ అధికారులతో ఈ విచారణ కొసాగుతోంది.

## రేవంత్ రెడ్డిని ఉరికించి కొట్టే వారు..

# కేటీఆర్ మాస్ వార్నింగ్



**మహబూబాబాద్ :** తెలంగాణ ఉద్యమాన్ని మానుకోట ఘటన మలుపు తిప్పిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. కొత్త నియంత సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు మానుకోట గడ్డ సిద్ధమైందని హెచ్చరించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే నిరసనలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించే వరకూ తాము పోరాడతామని అన్నారు. 2లో

## ఏపీ విద్యుత్ శాఖకు సీఎం చంద్రబాబు

# కీలక ఆదేశాలు



అమరావతి: ఏపీ విద్యుత్ శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖపై వెలగపూడి సచివాలయంలో ఇవాళ(సోమవారం) ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. పీఎం సూర్యఘర్, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటుపై చర్చించారు. 2లో



## సీఎంమార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు సుకెళతాం

**-పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**
**-ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు**
**-టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న పవన్**

ఏపీలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తీసుకువస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. 2లో

## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 25: ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస రావు, హరికృష్ణతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట, జన్నారం, కాసి పేట, మంచిర్యాల, మందమర్రి, కోటపల్లి, గర్మిళ్ల, చెన్నూరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దర ఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్క రించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. 2లో

విజేత

26 మంగళవారం , నవంబర్ 2024

# రేవంత్ రెడ్డిని ఉరికించి కొట్టే వారు.. కేటీఆర్ మాస్ వార్నింగ్

మహబూబాబాద్ : తెలంగాణ ఉద్యమాన్ని మానుకోట ఘటన మలుపు తిప్పిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. కొత్త నియంత సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు మానుకోట గడ్డ సిద్ధమైందని హెచ్చరించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే నిరసనలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించే వరకూ తాము పోరాడతామని అన్నారు. రేవంత్ అల్లుడికి ఫార్మా కంపెనీ అప్పగించేందుకే రైతుల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.ప్రజల కోసం లబ్ధి చేకూర్చే పనులు చేయకుండా... కుటుంబానికి లాభం చేసేందుకే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. లగచర్లకు అధికారులు పోతే దాడి చేశారని.. రేవంత్ రెడ్డి పోతే ఉరికించి కొట్టే వారని హెచ్చరించారు. ఫార్మా విలేజ్ కోసం 3వేల ఎకరాలు సేకరిస్తామంటే లగచర్ల రైతులు నిరసనకు దిగారని చెప్పారు. 9నెలలుగా వారు నిరసన చేస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో రేవంత్ రెడ్డిని తన్ని తరిమారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లతో కొడతామంటే భయపడతామనుకున్నారా అని ప్రశ్నించారు. ఇది కేసీఆర్ తయారు చేసిన సైన్యమని అన్నారు. ఊరూరా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి చెప్పేందుకు రెడీగా తమ సైన్యం ఉందని కేటీఆర్ తెలిపారు.మహబూబాబాద్‌లో భారీ ధర్నామహబూబాబాద్‌లో ఇవాళ(సోమవారం) బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ ధర్నాలో కేటీఆర్ పాల్గొని రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన, దళితులు, రైతులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా చేపట్టింది. బీఆర్ఎస్ ధర్నాకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్‌కు కొత్తగూడెం (పోచంపల్లి %శ% రోడ్), చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, అర్వపల్లి , మరిపెడ బంగ్లా మీదుగా ధర్నాకు కేటీఆర్ చేరుకున్నారు.ధర్నాలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, బానోత్ హరిప్రియ, పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిందు పాల్గొన్నారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక బీఆర్ఎస్ నేతలు



ధర్నాకు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ ధర్నా సందర్భంగా భారీగా పోలీసులు మోహరించారు. భారీ కాన్వాయ్‌తో మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు ర్యాలీ తీశారు. ధర్నాలో మూడువేల పైచిలుకు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ మా పులి.. త్వరలోనే బయటకు వస్తారు: సత్యవతి రాథోడ్

" మాజీ సీఎం కేసీఆర్ మా పులి.. మాపులి పడుకోని ఉందని.. త్వరలోనే బయటకు వస్తారు" అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.బీఆర్ఎస్ ధర్నాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నేతలకు సమాధానం చెప్పేందుకు కేటీఆర్ చాలని అన్నారు. కేటీఆర్ తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి అని తెలిపారు. లగచర్ల ఘటనలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని..వారికి న్యాయం చేయాలని సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు.

# ఏపీ విద్యుత్ శాఖకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి: ఏపీ విద్యుత్ శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖపై వెలగపూడి సచివాలయంలో ఇవాళ(సోమవారం) ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. పీఎం సూర్యఘర్, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటుపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించారు. కుసుమ పథకం, సోలార్ విలేజ్ కాన్సెప్ట్‌పై మాట్లాడారు.వందశాతం సోలార్ విద్యుత్ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఏపీ ప్రభుత్వం తీసుకుందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. సోలార్ ఎనర్జీ అంశంతో పాటు ఈ నెల 29వ తేదీన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన పైనా సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. మోదీ చేతుల మీదుగా %చీజు% ద్వారా నేషనల్ గ్రిడ్ ఎనర్జీ లిమిటెడ్, హైడ్రోజన్ హబ్ నిర్మాణానికి పౌండేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఎన్టీపీసీ ద్వారా నేషనల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ , హైడ్రోజన్ హబ్ నిర్మాణానికి ఫౌండేషన్ స్టోన్ వేసే కార్యక్రమ ఏర్పాట్లపైనా సీఎం చంద్రబాబు చర్చించారు. సోలార్ పవర్ కంప్రెసర్ బయోగ్యాస్‌పై ఈ రివ్యూలో సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులతో మాట్లాడారు.

**కీలక ఒప్పందం ..**

కాగా.. గతంలో ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలపై 300మెగావాట్ల సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఎన్టీపీసీ- ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(ఏపీ నెడ్ క్యాప్) మధ్య ఒప్పందం జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఈ ఒప్పందంలో భాగంగా 2025నాటికి ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం ఫలకాలను అమర్చనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. సౌర



విద్యుత్ ఉత్పత్తి చేయటంతోపాటు 25ఏళ్లపాటు కర్బన ఉద్గారాలు తగ్గించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ప్రతి ఏడాది 3.41లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున 25ఏళ్లలో 85.25లక్షల మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గించవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే 300మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ.118.27కోట్లు, 25 ఏళ్లపాటు సుమారు రూ.2,957కోట్ల మేర ఆదా అవుతుందని ఆయన వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# 100 కోటు వద్దన్నాం

**-విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం**

**-ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం**

**-స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి**

స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు.అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు.దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.

**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం**

లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

# సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం:

**-పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

**-ఆలయాల పవిత్రత కాపాడేలా**

**గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

**-టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి**

**అవకాశాలు పెరుగుతాయన్న పవన్**

ఏపీలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తీసుకువస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళతామని పవన్ స్పష్టం చేశారు. వారసత్వ ప్రాంతాలను గుర్తించి, వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పర్యాటక ప్రాంతాలు విశిష్టత తెలిపేలా ప్రచార కార్యక్రమాలు జరుపుతామని అన్నారు. టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పవన్ వివరించారు. టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తున్నామని... ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏపీలో టూరిజం అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టూరిజం వల్ల అనేక దేశాలు అభివృద్ధి చెందాయని వెల్లడించారు. ఆలయాలు, పర్యావరణం, క్రీడలతో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉందని, ఆ మేరకు ఆయా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.

## ఈ సమావేశాలు అత్యంత కీలకం: ప్రధాని మోడీ



ఢిల్లీ: శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. ఈ సమావేశాలు అత్యంత కీలకమన్నారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు. "ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం" అని మోదీ మీడియాతో మాట్లాడారు."అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, కొత్త పార్లమెంటేరియన్లు కొత్త ఆలోచనలు, కొత్త శక్తిని తీసుకువస్తారు. వారిలో అన్ని పార్టీల సభ్యులుంటారు. వారి హక్కులను కొంతమంది లాక్కోవడం ద్వారా వారికి సభలో మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారు. కానీ 80-90 సార్లు ప్రజలచే తిరస్కరణకు గురైన వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించడం లేదు. కనీసం ప్రజల ఆకాంక్షల ప్రాముఖ్యతను అర్థం చేసుకోరు. ఫలితంగా వారు ఎన్నడూ ప్రజల అంచనాలకు అనుగుణంగా వారు జీవించలేరు " అంటూ ప్రతిపక్షాలను విమర్శించారు.

## వికలాంగుల పింఛన్ రూ.6 వేలు చేయాలి

**-నేడు జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు**

**-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వెల్లడి**



హైదరాబాద్, నవంబరు 24 : వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచి, అందించాలని ప్రభుత్వాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ విషయమై సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ?ధర్నాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచి, అమలు చేస్తామని హామినిచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా ఇప్పటికీ పింఛన్‌ను పెంచలేదని ఆయన పేర్కొన్నారు.

## ఈ 100 కోట్లు సరే.. ఆ 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పండి



తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని వాపస్ చేస్తూ సీఎం రేవంత్ నిర్ణయంపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రూ.100 కోట్లు సరే.. దావోస్‌లో అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని హరీశ్ రావ్ అన్నారు. రాహుల్ గాంధీ అవినీతిపరుడని అంటున్న అదానీకి.. గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు రాహుల్ ఢిల్లీలో అదానీపై పోరాటం చేస్తుంటే%% ఇక్కడ రేవంత్ రెడ్డి దోస్తీ చేసి డీల్ కుదుర్చుకున్నారని అన్నారు. ఇప్పుడు అదానీ అవినీతి బయటకు రాగానే రేవంత్ మాట మారుస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 25( ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస రావు, హరికృష్ణతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట, జన్నారం, కాసి పేట, మంచిర్యాల, మందమర్రి, కోటపల్లి, గర్మిళ్ల, చెన్నూరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దర ఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్క రించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు.

**తక్కువ వయసు వారు ఓటర్లుగా నమోదు**

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): దుగ్నేపల్లిలో తక్కువ వయస్సు ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రకాష్‌రెడ్డిలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. వారి వయస్సును నిర్ధారణ చేసి ఓటరు జాబితా నుంచి తొలగించాలని, దీనిపై విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## తిరుమల కల్తీ నెయ్యి వివాదంపై కొనసాగుతోన్న సిట్ దర్యాప్తు

తిరుమల: తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వివాదంపై గత రెండు రోజులుగా తిరుమలలో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అధికారులతో కలిసి ఇటీవల ఏర్పాటు చేసిన సిట్ అధికారులతో ఈ విచారణ కొనసాగుతోంది. సిబిఐ అధికారుల పర్యవేక్షణలో మూడు బృందాలుగా ఏర్పడిన సిట్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే తమిళనాడు దిండిగల్ ఏఆర్ డెయిరీలో సిట్ బృందం సభ్యులు వివరాలను సేకరించారు. తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ గోదాములను పరిశీలించారు. నెయ్యి కొనుగోలు టెండర్ల దస్త్రాలపై వివరాలను రాబట్టారు. తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈ సిట్ దర్యాప్తు కొనసాగుతోంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన



### -అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అక్షర విజేత అలంపూర్**

అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా మానపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 29మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 29మంది ముఖ్యమంత్రి సహాయా నిధికి దరఖాస్తు చేసుకోగా 7లక్షల 62వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అలంపూర్ నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## 317జీవో బాధిత రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అలంపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు విజయుడుని కలిసిన



**అక్షర విజేత అలంపూర్**

317జీవో భాదితలు పడుతున్న బాధలు అసెంబ్లీలో చర్చించాలని బాధితులకు న్యాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే అసెంబ్లీలో ఇట్టి అంశాన్ని చర్చించి బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఖచ్చితంగా అసెంబ్లీలో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భాధిత పంచాయతీ కార్యదర్సులు నరేష్ రాఘవేంద్ర గౌడ్ రవిప్రకాష్ రెడ్డి వినోద్ మనోహర్ పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు



**అక్షర విజేత అయిజ**

అలంపూర్ నియోజకవర్గం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ వల్ల చూట్టూ పక్కల గ్రామ ప్రజలకు అనారోగ్య సమస్యలు పంటలకు నష్టం కలుగుతుంది అని కనుక ఆ పరిశ్రమ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆపాలని ఆ ప్రాంత ప్రజలు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ.సంపత్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.

## వివాహ వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్..



**అక్షరవిజేత,కంగ్టి :**

నారాయణఖేడ్ నియోజికవర్గం, కంగ్టి మండల దెగుల్ వాడి గ్రామానికి చెందిన చాకలి రాజు కూతురి వివాహ వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ తో, పీఏసీఎస్ డైరెక్టర్ కుపేందర్ రెడ్డి, మధు (మాజీ సర్పంచ్), సంతోష్ రెడ్డి, ప్రకాష్, శివకుమార్, మారుతీ, కృష్ణా, మూఢ శ్రీను, అనిల్ మరియు ఇతరులూ కూడా పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పరి బింగి దొడ్డి దొడ్డప్ప





**అక్షర విజేత అయిజ**

అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామం రైతు వేదిక దగ్గర మాజీ శాసనసభ్యులు ఏ.ఐ.సి.పి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ సన్న రకాలకు బోనస్ 500రూపాయలు తేమశాతం 17ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 సాధారణ రకం వరి ధాన్యానికి 2300రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు వారితోపాటు అయిజ మండల అధ్యక్షుడు జయన్న మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ లక్ష్మన్న ఏ.ఓ.జనార్ధన్ ఏ.ఏ.ఓ.స్వాతి ఏపీఎం అన్నపూర్ణ కృపానద్దం మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి కర్రెన్న మహేష్ కిరణ్ మైనర్ బాబు లాల్ గౌడు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచాలి.





**-కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి.**
**-వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి.**
**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డికి వినతిపత్రం అందజేత.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచి కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి అని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ నారాయణ్ రెడ్డికి వినతిపత్రం అలా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరేడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000/- లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000/- లకు పెంచుతామని హామీ నిచ్చినరని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జె.స్వరాజ్య పార్టీ బర్ల ఆంజనేయులు,డిఎస్పి పార్టీ రవిందర్, వికలాంగుల సంఘం ఎన్పిఆర్డికు మద్దతు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి, నర్సింహ్మలు, రవిందర్, రఘువేదర్, మల్లష్, జంగయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ వనసమారాదన కార్యక్రమం ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు





**-డీసీసీబీ డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్**

**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు. సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి ప్రసంగాలతో యాదవులకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పొదిలి సతీష్, బండారు ప్రభాకర్, పొదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనూ అమలు పరచాలి

**అక్షర విజేత మరిపెడ:-**

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనూ నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కేంద్ర, ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ ల వల్ల ఉద్యోగ భద్రత,సామాజిక పద్ధతి, కార్మికులకు లేకుండా పోయింది అని వాళ్ళ దినదినం ట్రేడ్ యూనియన్ హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాస్తుందని దుయ్యబట్టారు, ప్రతి సంవత్సరం పంటల పెట్టుబడులు పెరుగుతున్న కూడా దానికి అనుకూలంగా ఎం ఎస్ పి పెంచాలేదని తెలియజేశారు,దేశ కార్పొరేట్లకు లక్షల కోట్ల మాఫీ చేయడం దేశాన్ని ఆర్థిక సంక్షేమాల్లోకి నెత్తినట్లే అని తెలియజేశారు,,ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరణ చేయకూడదని వారు డిమాండ్ చేశారు చేయదని వారు డిమాండ్ చేశారు, భూసేక భూసేకరణ చట్టం 2013నూ పగడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని వాళ్ళు డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి,రోజుకు 600 రూపాయలు వేతనంగా ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ప్రజలను మేధావులను కలుపుకొని ఒక పెద్ద ఉద్యమాలు నిర్మిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు బిల్డింగు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల రమేష్ వేకాస జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చన్న సిఐటియు మండలసహాయ కార్యదర్శి నందిపాటి వెంకన్న అల్లి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మయ్య లింగన్న గారు దొంతు మమత సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**-ప్రజావాణి కి హాజరయ్యే సందర్భంగా సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలి.. కలెక్టర్.**
**-తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

అక్షర విజేత ఖమ్మం:

మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ్ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్ధీకరణ, నీటి ట్యా%శీ%కులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాలన్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు. మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్స ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఒక ఉన్మాదం రాజ్యం ప్రజల పై చేసిన వ్యూహాత్మక దాడి






**- పబ్బం గడుపుకుంటున్న లంబాడీ కుల సంఘాల చెంచా ప్రతినిధులు జాదవ్ రమేష్ నాయక్**

అక్షర విజేత మరిపెడ:-

తెలంగాణ రాష్ట్రం లో లగచర్ల అనే మంటలో గిరిజన రైతులు పడి కేసు ల పాలు అయి సంగారెడ్డి జైలు లలో మగ్గుతుంటే ఆ మంటలో కాంగ్రెస్ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటే బి ఆర్ఎస్ పార్టీ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటూ జాతికి ద్రోహం చేస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు. జాతి మీద చిత్త శుద్ధి ఉంటే పార్టీ లకు ప్రభుత్వానికి సింహ స్వప్నం లాగ మారాల్సిన ప్రతి పక్షం పాత్ర పోషించాల్సిన కొన్ని లంబాడీల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మరియు బి ఆర్ఎస్ పార్టీ చెంచా లంబాడీ నేతల కు బానిసత్వం చేస్తూ కాన్షిరాం చెప్పిన చెంచా లకే చెంచాలుగా తయారు అయ్యారు అని దుయ్యబట్టారు. ఈ సందర్భముగా కన్షిరాం చెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది దేశం లో ఉన్న బహుజన కుల సంఘాలు ఒక చేతి తో అడుక్కొని పబ్బము గడుపుకుంటే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కుల సంఘాలు రెండు చేతులతో ఆడుక్కొని పబ్బము గడుపుకుంటున్నాయి అన్న మాటలను నిజం చేస్తూ లంబాడీ కుల సంఘాల నాయకులు తీరు ఉంది అని ఎద్దేవా చేసారు. కొడంగల్ లంబాడీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది మార్పు కావాలి అని కొన్ని పార్టీలు లో ఏ పార్టీ నీ వదలకుండా అన్ని పార్టీ లు తిరిగిన ఒక వ్యక్తిత్వం లేని నాయకుడిని గెలిపిస్తే ఆయనే మరల మా లంబాడీలకు హరి గోస పెట్టడాన్ని లంబాడీల ఐక్య వేదిక ద్వారా ఖండిస్తున్నాము అని తెలియ చేసారు. కొడంగల్ లో మీ పరిశ్రమకు కావాల్సిన భూమి నీ అంత పెద్ద ఆసామి ఎవరు అంటే వారి భూమి లాక్కోవాలని, లేకుంటే మీ ఊరిలో ఆ పరిశ్రమ పెట్టుకోవాలి అని సూచించారు, ఈ రాష్ట్రం లో ఎవరు అయిన వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు అంటే అది కేవలం లంబాడీ జాతి కాబట్టి అటువంటి వాటి వారిని ప్రోత్సహించి వ్యవసాయాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. రాష్ట్రం మొత్తం మీద దున్నలేని వారి భూమి నీ లంబాడీ రైతులు దున్నుకుంటారు అని అలా తక్కువ భూములు ఉన్న ఆ రైతులకు భూమి నీ సూచించి ప్రభుత్వమే కౌలు కు తీసుకొని లంబాడీ రైతులకు ఇవ్వాలి అని సూచించారు. లంబాడీల ఐక్య వేదిక డిమాండ్లు వెంటనే అమాయక గిరిజన రైతులను బేషరతు గా వదలాలి ఇన్ని రోజులు జరిగిన పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అమాయక గిరిజనులకు ఇవ్వాలి అత్యుత్సాహం చూపించిన అధికార యంత్రాంగం మీద ఎస్సీ, ఎస్టీ కేసు లు నమోదు చేయాలి ఈ చిచ్చు కు బాధ్యులు అయిన పార్టీ నేతలను గుర్తించి కఠిన చర్య తీసుకోవాలి .

# ప్రజావాణికి 45 ఫిర్యాదులు






అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

# ఘనంగా ఎస్.కె మార్ట్ ప్రారంభోత్సవం.



**-ముఖ్యఅతిథిగా హాజరైన జగద్గురు శ్రీశ్రీశ్రీ గోపాలస్వామిజీ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

యోగీశ్వరేశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ గోపాలస్వామిజీ చేతుల మీదుగా ఎస్.కె మార్క్ ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద ఎస్.కె మార్ట్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యోగీశ్వరేశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ గోపాలస్వామిజీ హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.కె మార్ట్ యజమాని రావుల బాలరాజ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులకు సరసమైన ధరలకు, నాణ్యమైన సరుకులు అందజేసే విధంగా ఎస్.కె మార్టును అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్, ఇంపారడైజ్ షాపింగ్ మాల్ యజమాని, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరసింహ్మ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ సురమోని సత్యనారాయణ, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతుల నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ లోని వ్యవసాయం బీట్ మార్కెట్లో సోమవారం ఆదర్శ రైతుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ధరావత్ రామ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చెల్లూరి విజయ్, ప్రధాన కార్యదర్శిగా జాడి నారాయణ, కోశాధికారిగా సిండే శ్యామ్ రావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# రాజ్యాంగ పీఠిక కరపత్రాల ఆవిష్కరణ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్లో బట్టుపల్లి గ్రామంలో జిల్లా పొలిటికల్ కన్వీనర్ వంగారి ప్రవీణ్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠిక కరపత్రాలను విడుదల చేశారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ద్వారా ఆమోదం పొందిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగమని కొనియాడారు.

# కొండ కృష్ణయ్య పార్తివదేహానికి ఘన నివాళులు



**-తోరూర్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి**

అక్షర విజేత : తొర్రూరు మహబూబాబాద్ ప్రతినిధీ

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండలం పత్తేపురం గ్రామంలో ఈరోజు సింగిరి కొండ కృష్ణయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నిరంజన్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్, తొర్రూరు పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్, హనుమండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పెద్ది ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సీటుపై కొండా మురళీ దృష్టి

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపు..కొండా వైపే మొగ్గు!**

**-ఇచ్చిన హామీ మేరకు మాటను నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

వచ్చే మార్చిలో ఎమ్మెల్యేల కోటాలో నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వాటిలో ప్రస్తుతం శాసనసభలోని బలబలాల దృష్ట్యా కాంగ్రెస్ కు మూడు, బీఆర్ఎస్ కు ఒకటి దక్కే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుంచి ఆశావాహులు ఎమ్మెల్సీల సీట్లపై నజర్ వేశారు.ప్రధానంగా కాంగ్రెస్ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని వారితో పాటు పలువురు సీనియర్ నేతలు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు అధిష్టానం వద్ద పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ఓరుగల్లు నుంచికాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మరోసారి శాసనమండలిపై కన్నేశారని చర్చ జోరుగా కొనసాగుతుంది. 2023 ఎన్నికల్లో పరకాల నుంచి పోటీకి కొండా మురళీ ప్రయత్నాలు చేశారు. కానీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో ఆయన పరకాల బరి నుంచి తప్పుకున్నట్లు అప్పట్లో చర్చించుకున్నారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పోచమ్మ మైదాన్ వద్ద జరిగిన సభలో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. కాగా సీఎం హోదాలో రేవంత్ రెడ్డి స్వయంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇచ్చే బాధ్యత తనదని హామీనిచ్చారు. ప్రస్తుతం శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతుండడంతో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. 2003లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించి తొలిసారి శాసనమండలిలో కొండా మురళీ అడుగుపెట్టారు. ఆ తర్వాత 2015 డిసెంబర్ 11న జరిగిన ఎన్నికల్లో రెండవసారి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే 2021 వరకు ఎమ్మెల్సీగా పదవీకాలం ఉన్నప్పటికీ 2018లో కొండా దంపతులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. పార్టీ మారిన నేపథ్యంలో 2018 డిసెంబర్ 22న ఎమ్మెల్సీ పదవికి కూడా కొండా మురళీ రాజీనామా చేయాల్సి వచ్చింది. మూడోసారి శాసనమండలిలో అడుగుపెట్టేందుకు కొండా మురళీ ముమ్మురంగా ప్రయత్నాలు చేస్తున్నారనే చర్చ కొనసాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ఒకసారి, సీఎం హోదాలో మరోసారి కొండా మురళీకి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెడతారనే చర్చ ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో జోరుగా కొనసాగుతుంది. మంత్రి హోదాలో కొండా సురేఖ ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి చేస్తున్న



విశేష కృషితో పాటు..తన భర్త కొండా మురళీ ఏ పదవి లేకున్నా తనను నమ్ముకున్న నిరుపేదల కోసం నిరంతరం కష్టపడే మనస్తత్వం కలిగిన జనహృదయనేతకు ఎమ్మెల్సీ పదవి దక్కినట్లయితే..కొండా దంపతుల సారథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లాకు చెందిన పేద ప్రజల బ్రతుకులలో వెలుగులు నిండుతాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పలువురు మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకునేందుకు కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం

## మాధారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న : కాట శ్రీనివాస్ గౌడ్





అక్షర విజేత పటాన్చెరువు

జిన్నారం మండలం మాదారం గ్రామంలోని కోలన్ అనంతరెడ్డి గార్డెన్స్ లో కోలన్ చంద్రపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్



అక్షర విజేత గద్వాల/మల్దకల్

జోగులాంబ గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ అన్నారు సోమవారం మల్దకల్ మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు భారత రాజ్యాంగంను అమలు చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు భారత రాజ్యాంగమే ఎజెండాగా పార్టీ పనిచేస్తుందని సందర్భంగా యువతకు సూచించారు మహాత్మ జ్యోతిరావు పూలే చత్రపతి సాహు మహారాజ్ నారాయణ గురు పెరియార్ డాక్టర్ బీ.ఆర్.అంబెద్కర్ ఆశయంతో పని చేస్తుందన్నారు దేశంలోని అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమేనని చెప్పిన డాక్టర్ బీ.ఆర్.అంబెద్కర్ మాటలతో చైతన్యవంతమై మాన్యశ్రీ కాన్సీరామ్ బీఎస్పీని ఏర్పాటు చేయండం జరిగిందని అన్నారు మహనీయుల ఆశాయాలతో ఏర్పడిన పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో శాంతి రాజు భాస్కర్ సునీల్ సతీష్ అనిల్ సందీప్ చందు మధు రామన్న నితిన్ ప్రసన్న రంజిత్ వంశీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ జేప మొదటి మహాసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని యూనియన్లను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన అసోసియేషన్ మొదటి మహాసభలో పాల్గొని మాట్లాడారు.అన్ని జిల్లాలలో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలన్నారు.వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్లు హెల్త్ కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు.ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలాలు లేదా పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు.ఇంకా జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలని యాదగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్,రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు చిలుకల చిరంజీవి, రామకృష్ణారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సైదయ్య అదేవిధంగా జిల్లాల నియోజకవర్గాల మండలాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పత్తేపురం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి**

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిీ

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ మండలం పత్తేపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలుల్లో మిల్లర్లు రైతులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు.వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్య%శీ% కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,తొర్రూరు పట్టణ యూత్ అధ్యక్షుడు



బసనబోయిన మహేష్, నిరంజన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, హనుమండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, ఫతేపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పెద్ది ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్

**- 60 ఫీట్ల రోడ్డు నందు విద్యార్థులకు మెరుగైన భద్రత.**

**- నేరాల నివారణకు పోలీసుల - ప్రజల భాగస్వామ్యం ముఖ్యం.**

**- సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి.**

**- సీసీటీవీకెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి.**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటుచేసిన 30 సిసి టీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ స్థానిక డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి ప్రారంభించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని, కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా






ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసినందుకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదనీ, ఇక్కడ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయోగపడతాయి అన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తించడానికి చాలా ఉపయోగపడతాయనీ, ఇవి మన కాలనీలకు, గ్రామాలకు, పట్టణాలకు సేఫ్టీ, సెక్యూరిటీగా ఉంటాయన్నారు. షీ టీం పోలీస్ సిబ్బంది కూడా ఇక్కడ తనిఖీలు చేస్తూ ఆకతాయిలను అరికడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థులు



చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువుపై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు.పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమములో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, ఏజీఎం రమేష్ రెడ్డి గాలి రమేష్ వేణుగోపాల్ జ్యోతి వనిల్ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట





**-అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

అక్షర విజేత పటాన్చెరువు

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో లక్ష యాభై వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలతో మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కొల్లూరి చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, నర్సింగ్ రావు ఫిషరీస్%ూణ% సంగారెడ్డి,మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొల్లూరి యాదగిరి,సీనియర్ నాయకులు,గజ్జల కృష్ణ,మనే రవీందర్,యెర్రోల సీతయ్య,రత్నాల యాదయ్య,రత్నాల దశరథ్,గజ్జల వీరయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన కమిటీ ఎన్నిక

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

: నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫౌండర్, నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్,తెలంగాణ స్టేట్ చైర్మన్ బుర్ర రమేష్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నల్గొండ డివిజనల్ పరిధి ఎన్ హెచ్ఆర్ సి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర మహిళా వింగ్ గుగులోతు కమల భాయ్,హన్మకొండ జిల్లా చైర్మన్ మహమ్మద్ అసిఫ్ సమక్షంలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ల సమక్షంలో నల్గొండ డివిజన్ నూతన కమిటీనీ నియమించారు. నల్లగొండ డివిజనల్ చైర్మన్ గా అనుములపూరి జానకిరాములు,వైస్ చైర్మన్ గా బిపంగు కిరణ్ కుమార్,జనరల్ సెక్రెటరీగా చింతపల్లి వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా మహిళా విభాగం చైర్మన్ గా బొజ్జ మెరిల్ల సూర్యాపేట జిల్లా మహిళా విభాగం చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ సంబంధించినటువంటి పూర్తి బాధ్యతలను అప్పగించారు. డివిజనల్ కన్వీనర్ గా విపూరి పరంకుశం,మాజీ డివిజనల్ జనరల్ సెక్రెటరీగా గుండె జనార్ధన్,జిల్లా చైర్మన్ బండ్ల రమేష్,నల్గొండ జిల్లా చైర్మన్ చింతమల్ల గోవర్ధన్,హ్యూమన్ వింగ్ డివిజనల్ చైర్మన్ మాదాను స్వప్న, నల్గొండ డివిజనల్ సెక్రెటరీగా బి.సునీత,డివిజనల్ వైస్ చైర్మన్ జోత్స్న,ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా కర్ణాకర్,నల్లగొండ డివిజనల్ కన్వీనర్ కృష్ణమూర్తి,నల్లగొండ జిల్లా కార్యదర్శి వెంకన్న,డివిజనల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ మాచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.నల్గొండ డివిజన్ జనరల్ సెక్రెటరీగా పని చేసిన గుండెజనార్దన్ ను ఘనంగా సన్మానించారు.గతంలో డివిజన్ చైర్మన్ గా మొహిద్దీన్ పాషా సభ్యునిగా కొనసాగనున్నారు. కేటాయించిన బాధ్యతలను నిస్వార్థంగా నిర్వహించాలని అన్నారు.సమాజం, పెద్దల పట్ల మర్యాదలు కలిగి ఉండాలన్నారు.సమాజానికి అనేక రకలైనా సేవా



కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.ఆర్గనైజషన్ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు మంచి క్రమశిక్షణ, సేవా భావం కలిగి ఉండాలన్నారు.లీగల్ పరంగా మన హక్కులు మనం కాపాడాలని, మన చుట్టూ ఉన్న సమాజంలో ఏ రకమైన ఇబ్బందులు ఉన్న మేము ఉన్నామన్న వారికి భరోసా ఇస్తూ ప్రత్యేకంగా చట్టాన్ని అందరు గౌరవిస్తూ ఒక బలమైన లీగల్ ప్రోసిసర్ తో ముందుకు సాగాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేయాలని కోరారు.ఎన్నో ఫేక్ సంస్థలు పుట్టుకోస్తున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాయి





**-కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు వెంటనే ధాన్యం రశీదులు.**

**-48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ.సన్నవడ్లకు బోనస్ చెల్లింపు.**

అక్షర విజేత ముదిగొండ:

మండలం పరిధిలోని మల్లన్నపాలెం గ్రామంలో ముదిగొండ ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు.రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని రాయల తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు..ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు..ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేఇస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు..ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,సోసైటీ అధ్యక్షులు తూపాకుల యలగోండ స్వామి, సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్ బాబు, మండల నాయకులు ఇలవల పుల్లారెడ్డి, కోలేటి నాగేశ్వరరావు,నంజాల నరసింహారావు,గ్రామ మాజీ సర్పంచ్ చిలకల విజేత రామకృష్ణ, ఎస్.కె రహీంతుల్లా,ఏనబోయిన చిన్న పుల్లయ్య, కోలేటి జానకిరామ్, నోముల నాగేశ్వరరావు, చిర్రా లింగయ్య, కోలేటి చిన్న నాగేశ్వరరావు,చిలకల ఉపేందర్, మార్తి నాగరాజు, వడ్డే మాధవరావు, ఏలూరి హనుమంతరావు , అలవాల మల్లయ్య, ఏలూరి నాగేశ్వరరావు , మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయ కార్మికులకు నెలకు 1000 పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి.



**- పేర్ల నాగయ్య అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నెలకు ?1000 పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట తాహసిల్దార్ ఆఫీసులో డిప్యూటీ తాహసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో గెలవడం కోసం ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, అందులో భాగంగా వ్యవసాయ కార్మికులకు నెలకు ?1000 పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వటం జరిగింది అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తి అయినా, ఈరోజు వరకు ఈ విషయమై ప్రభుత్వము ఏ నిర్ణయం తీసుకోలేదని అందువలన ఈ పెన్షన్కు అర్హులైన పేదలందరూ ఈ పథకం అమలు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు ఈ పథకం అమలు అయితే తమకు కొంత సహాయంగా ఉంటుందని భావిస్తున్నారని, దాని అమలు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. వాస్తవానికి ఈ ?1000 పథకం అమలుతోపాటు అదనంగా మరొక వెయ్యి రూపాయలు కేటాయిస్తూ ప్రతి వ్యవసాయ కార్మికుడికి సంవత్సరానికి 24 వేల రూపాయల భృతిని ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రజల ఆదాయం రోజురోజుకు తగ్గుతుందని, ఈ వ్యత్యాసంలో ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు ఎకరాలలోపు భూములు ఉన్న రైతులను కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి, వ్యవసాయ కార్మికులందరికీ గుర్తింపు కార్డు లిచ్చి, ఆ కార్డుల ద్వారా పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెన్షన్ పథకానికి విధివిధానాలు ప్రకటించి, వెంటనే అమలు చేయాలని లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డలి నర్సయ్య, గులాం హుస్సేన్, మోహన్, శ్రీరామ్, ఉపేందర్, పాల్వాయి రవి తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక.

తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్(టిఎస్ కెడిఎ) రాష్ట్ర అధ్యక్షులు,టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ మొహమ్మద్ గఫూర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

**జిల్లా కార్యవర్గం...**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

అధ్యక్షులుగా డాక్టర్ ఎ.రవిబాబు,ఉపాధ్యక్షులుగా షేక్ తాహర్ పాషా,లీగల్ అడ్వైజర్ గా జి.అశోక్,ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్, కోశాధికారిగా షేక్ సయ్యద్ ఖాసీం,జాయింట్ సెక్రటరీగా ఎస్ డి రియాజుద్దీన్,మాధవిలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామాంజి రెడ్డి,సైదులు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బి.విజయ్,ముఫ్తీ అశ్రార్ లు ఎన్నికయ్యారు.వివిధ మండలానికి చెందిన మాస్టర్స్ ని కమిటి సభ్యులుగా నియమించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టివేత ఎస్సై కే.రాణి



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మరియు వాగు నుండి ఇసుకను తోడుతున్న జేసీబీని సోమవారం నాడు స్థానిక ఎస్సై కే.రాణి వాగులో దాడులు నిర్వహించారు. వాగు నుండి ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో వాగుకు చేరుకొని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను,జేసీబీని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల పై జేసీబీని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కే.రాణి మాట్లాడుతూ తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాక్టర్ యజమానులకు హెచ్చరించడం జరిగింది.

## నవంబర్ 26న జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి



**- వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాలు, పట్టణ మరియు గ్రామీణ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు,,కార్మిక,, ప్రజావ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నదని అందుకని ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాల చెవికిఎక్కడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను జాతీయ సహకార విధానములో భాగంగా ఐసిఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలని గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరానికి రెండు వందల రోజులు అమలు చేయాలని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సద్దల నాగరాజు వీరస్వామిఉన్నారు

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలి..

**-దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దు..- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ..**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలని, దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం సాయంత్రం భూపాలపల్లి శివారులోని కుందూరుపల్లిలో యంఎస్ఆర్ పత్తి మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కొరకు ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లో ధరలు పడిపోతున్న సందర్భంలో పత్తికి మద్దతు ధర అందించే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సీసీఐ కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఒక క్వింటాల్ పత్తికి రూ.7521 ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో రైతుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బాక్సింగ్ పోటీలో విజయం సాధించిన విద్యార్థికి అభినందన




అక్షర విజేత కొండపాక

బాక్సింగ్ పోటీలో విజయం సాధించిన విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అండర్ 14 విభాగంలో సికింద్రాబాద్ లాలాగూడ లో జరిగిన బాక్సింగ్ పోటీలో కొండపాక కుచెందిన బాలుర విభాగం నుండి ఆర్ లఖన్ పాల్గొని విజయం సాధించారు. బ్రాంచి మెడల్ లభించింది. లకన్ నుప్రధానో ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాఠశాల పాధ్యాయులు అభినందించారు.

## శ్రీ అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగిన మోకిలా గ్రామం...

**- మాల ధరించిన స్వాములందరూ పూజా కార్యక్రమంలో పాల్గొనాలి.**

**- ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి.**

అక్షర విజేత, శంకర్ పల్లి

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అనే శరణు ఘోషలతో సోమవారం రోజు ఉదయం శంకర్ పల్లి మండలం మోకిలా గ్రామం రవీందర్ రెడ్డి గార్డెన్లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం ఆద్యంతం శ్రీ స్వామి నామస్మరణతో శరణు ఘోషలతో అయ్యప్ప స్వాముల ఆటలతో పాటలతో పూజా ప్రాంగణం లో ఉన్న ప్రతి ఒక్కరు భక్తి పరవశంలో మునిగిపోయారు. మోకిల గ్రామానికి చెందిన సి రాజు సంతోషా దంపతులు వారి కుమారులు భాను ప్రసాద్, అభిలాష్ స్వామి మొట్టమొదటిసారి శ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మాల ధరించి కన్నె స్వామిగా నిర్వహించిన ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి కరకమలములచే సాగిన పూజా కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గురుస్వామి శ్రీ మహాగణాధిపతి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ పరమశివుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి ధ్యాన ఆహ్వాన షోడచోపచార పూజలు, పూజలతో ఆదిత్యాది నవగ్రహ దేవతలను ఆహ్వానతో పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి అంగపూజ అష్టోత్తరలతో వివిధ దేవీ దేవతలకు పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దివ్యమంగళ స్వరూపాన్ని ఆహ్వాన చేసి స్వామివారికి అంగ పూజ అష్టోత్తరము నిర్వహించిన అనంతరం పంచామృతాలతో అష్టాదశ కలశాలతో శ్రీ స్వామి వారికి నిర్వహించిన అభిషేకం కన్నుల పండుగగా సాగింది. అభిషేక అనంతరం శ్రీ స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తర్వాత నిర్వహించిన ఆభరణాల ఊరేగింపు స్వామివారి పల్లకి సేవ తో సన్నిధానం స్వాములు భక్తి తన్మయత్వంతో నాట్యాలు చేశారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మొదటిసారి శ్రీ స్వామి వారి దీక్ష తీసుకుని అభిలాష్ స్వామి నిర్వహిస్తున్న ఈ పడిపూజ కార్యక్రమం నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందని శ్రీస్వామి వారి పూజ చేద్దామని తపన ఎక్కువమంది స్వాముల పూజకు రావాలనే ఆరాటం అభిలాష్ స్వామి లో నాకు కనిపించిందని కన్నె స్వామిగా మాల ధరించిన ప్రతి ఒక్క స్వామి ఎటువంటి కల్మషం లేకుండా



పూర్తి ఆత్మ శుద్ధితో ఉంటారని వారికి సరి అయిన మార్గం నిర్దేశం గురుస్వాములు చేయగలిగితే వారి జీవితం ఉన్నన్ని రోజులు స్వామివారి దీక్షను మర్చిపోరని వారిలో కలిగిన ఈ మార్పును చూసి మారి కొంతమంది శ్రీ స్వామివారి దీక్షను తీసుకోవడానికి ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని గురు స్వాముల సూచనలతో మల ధరించిన స్వాములు శ్రీ స్వామివారి నిష్ట నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని అలా పాటిస్తే మనం చేసే దీక్షకు పరిపూర్ణత చేపడుతుందని పూర్తి మండల కాలం పాటు దీక్ష చేసే అవకాశం ఉంటేనే మాల ధరించాలని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒకసారి దీక్ష విరమణ చేసిన తర్వాత మళ్లీ మాల ధరించాలి అంటే తప్పనిసరిగా గురుస్వామి సూచనలు తీసుకుని ముందుకు వెళ్లాలని అలా కాకుండా తమ ఇష్టం వచ్చినట్టుగా చేస్తే ఆ దీక్ష ద్వారా వచ్చే మోక్షం కన్నా పాపమే ఎక్కువ కలుగుతుందని అలా ఏ స్వామి కూడా చేయవద్దని గురుస్వామి తెలియజేశారు. ఈ రోజుల్లో శ్రీ స్వామివారి పడిపూజ కార్యక్రమం అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది అయిపోయిందని మరి ఇంతటి ఖర్చును భరించి పడి పూజలు నిర్వహిస్తున్న స్వాములకు ఆత్మ తృప్తి కలగాలంటే ఆ పూజలకు తప్పనిసరిగా స్వాములు పెద్ద సంఖ్యలో వెళ్లాలని అది కూడా సాధ్యమైనంతవరకు స్వాములందరూ సమయపాలన పాటించి సరియైన సమయానికి పూజా ప్రాంగణానికి చేరుకోవాలని అలా చేరుకున్నప్పుడే గురుస్వామి సరియైన సమయానికి పూజా కార్యక్రమాన్ని పూర్తిచేసే అవకాశం ఉంటుందని గురు స్వాములు ముందుగా వెళ్ళినా కూడా స్వాములు ఎవరూ లేకపోవడం చేత పూజా కార్యక్రమాలను ప్రారంభించలేకపోతున్నారని అలా కాకుండా స్వాములు సమయపాలన పాటిస్తూ స్వామివారి సేవలో సరియైన సమయానికి పూజా కార్యక్రమాలకు వెళ్లాలని అలా కాకుండా సన్నిధానాల్లో భిక్షలు అని దేవాలయంలో భిక్ష అని స్వాములంతా బిక్షా కార్యక్రమాలకే సమయం ఇస్తే లక్షల్లో ఖర్చు పెట్టి కేవలం స్వాముల కోసమే చేసే పూజా కార్యక్రమాలు స్వాములు లేకపోవడం చేత పూజ నిర్వహించిన స్వామికి మనోవేదన కలుగుతుందని అలా జరగకూడదు అంటే స్వాములు అందరూ తప్పనిసరిగా పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పూజలు నిర్వహిస్తున్న స్వాములకు సంతోషాన్ని చేకూర్చాలని గురు స్వామి వచ్చిన స్వాములందరికీ మనవి చేశారు. ఈ పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన స్వాములు అందరికీ పేరుపేరునా పూజ నిర్వాహకుడు అభిలాష్ స్వామి తరఫున గురు స్వామి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోకిలా గ్రామానికి చెందిన గురుస్వాములు కృష్ణ స్వామి, మల్లేష్ స్వామి, భరత్ స్వామి, నరేష్ స్వామి, వెంకటేష్ స్వామి గతంలో మాల ధరించిన శ్రీను స్వామి వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చినా గురు స్వాములకు,స్వాములకు గ్రామ ప్రజలు, బంధుమిత్రులతో పూజా ప్రాంగణం సందడిగా మారిపోయింది. మరి ఇంత పెద్ద ఎత్తున శ్రీ స్వామి వారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అభిలాష్ స్వామి కుటుంబ సభ్యుల పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గురు స్వామి శ్రీ స్వామి వారిని వేడుకున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో బహిరంగ చర్చకు రావాలి**

**-రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం**

**-మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అందకనే ఎస్సీ వర్గీకరణ కోరుతున్నామ్**

**-టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందరికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమని దానికి తూట్లు పొడిచేలా మాల సోదరులు వ్యవహరించడం సరికాదని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన టిఎంఆర్పిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలలో 59 ఉపకులాలు ఉంటే వారికి రిజర్వేషన్లు అందడం లేదని అందుకే వారంతా ఎస్సీ వర్గీకరణ కోరుతున్నారని అన్నారు. అసలు మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని, బహిరంగ చర్చకు వచ్చి సమాధానం ఇవ్వాలన్నారు. మాదిగలు ఎవరికి వ్యతిరేకం కాదని వ్యక్తిగత కక్షలతో మాల సోదరులు వ్యవహరించి ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడడం సరికాదన్నారు. ఒక కుటుంబంలో



నలుగురు ఉంటే ఎలా విడిపోతారో అలాగే మాదిగలు విడిపోవాలనుకుంటున్నారని మాదిగలకు మాలలు ఎప్పుడు శత్రువులు కాదన్నారు. ఏ ఒక్కరి వలన ఎస్సీ వర్గీకరణ జరగడం లేదని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరుగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల మాదిగల పోరాటమని 25 సంవత్సరాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వెంటనే వర్గీకరణ చేపట్టాలన్నారు. టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు నాయకత్వంలో తమంతా ఎస్సి వర్గీకరణ అమలు చేసేవరకు పోరాడుతామన్నారు. టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, టిఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ, టిఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లె అశోక్, మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మీసాల గౌతం, గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు సాయి రామ్, పొడపంగి విగ్నేష్, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి అంజయ్య, వేదాసు ధనమ్మ, బొడ్డు వెంకటమ్మ, యాతాకుల సంధ్య తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

మక్తల్ నియోజకవర్గం లో పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ వల్లభాపురం క్షేత్రంలో ఆళ్లగడ్డ వేదవతి శ్రీనివాస్ , ఆళ్లగడ్డ శ్రీరాములు సరస్వతి, ఆళ్లగడ్డ లక్ష్మీనారాయణ జయశ్రీ దంపతులచే పసుపుల నది ఒడ్డున ఉసిరి చెట్టు కింద సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు, కార్తీకమాసం రోజున వ్రతాలు, అన్నదానాలు చేయడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని, అందరూ సుభిక్షంగా ఉండాలని,మేలు చేరగాలని ఈ వ్రతం చేసినట్లు ఆ దంపతులు తెలియజేశారు, వచ్చిన భక్తులు కార్తిక మాసంలో నది స్నానం చేసి, కార్తీకదీపం నదిలో వదిలారు, వచ్చిన భక్తులందరూ వ్రతంలో పాల్గొని , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉసిరి





చెట్టు కింద కార్తిక వనభోజనాలను చేశారు,ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఫ్యామిలీ, మక్తల్ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, మక్తల్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహసిల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం శివలింగాకృతిలో దీపోత్సవం ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని



వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అద్యక్షులు నూక వేంకటేశము గుప్త, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురలీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి సభ్యులు దేవరశెట్టి సోమయ్య,బ్రాహ్మ%శీ%డ్ల పల్లి సంతోష్ కుమార్,దేవి దత్తు , యామా వెంకటేశ్వర్లు,ముదిరెడ్డి లింగారెడ్డి ,కర్నాటి సూర్య కళ, భక్తులు మీలా శ్రీదేవి, పులుసు లింగరాజు, ఎల్లేష్, మిరియాల శివకుమార్ , మహంకాళి రమేష్, చల్లా నరసింహారావు, మహంకాళి శ్రీనివాస్,దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ,బట్టారం వంశీకృష్ణ శర్మ ,ధరూరి కృష్ణమాచార్యులు, రామ్ నారాయణ



పాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కంఠస్థ పోటీలు




**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

మక్తల్ నియోజకవర్గ పట్టణంలోని శిరిడి సాయి సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి రాములు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని,అన్నారు. అనంతరం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు ఆలపించి చక్కటి ప్రతిభను కనబరిచినారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు: శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి( శ్రీ సరస్వతి శిశు మందిరం) ప్రథమ స్థాయిలో, ఆశ్రిత యూకేజీ దయానంద విద్యా మందిర్ ద్వితీయ స్థాయిలో, రోషిని ఒకటవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్ తృతీయ స్థాయిలో, ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, శరణ్య ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ద్వితీయ స్థాయిలో, మైత్రి ఐదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థాయిలో, మాధ్యమిక స్థాయి విభాగంలో డి భార్గవి ఏడవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, జైష్మి ఏడో తరగతి సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, రజిత ఏడవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ తృతీయ స్థాయిలో, ఉన్నత స్థాయి విభాగంలో మహాలక్ష్మి ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ ప్రథమ స్థానంలో, యు.మల్లేష్ సాగర్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, కే. హాసిని ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థానంలో, కళాశాల స్థాయి విభాగంలో హరికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో, శివ లీల అంబేద్కర్ పారామెడికల్ కళాశాల ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తేదీ పాలమూరు జిల్లా కేంద్రము విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొంటారు,ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్,మూర్తి, వి. నాగరాజ్, అక్షయ్,నరేష్ కుమార్, నవీన్,న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందూలాల్, రమేష్ రావు, కాలేశ్వర్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,రమేష్, కొలిమి రాములు, నాగప్ప, శివకుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ధార్మిక భవనం ప్రారంభోత్సవం




**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఏలూరు జిల్లా చాట్రాయి గ్రామమునకు చెందిన చిన్న రామకోటయ్య ధనలక్ష్మి దంపతుల విరాళంతో నిర్మించిన ధార్మిక భవనం సోమవారం వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వీరు గతంలో నూజివీడు మాజీ శాసన సభ్యులుగా పనిచేసే ఉన్నారు స్వయంగా వారిచే నిర్మించి దేవస్థానమునకు అప్పుచెప్పారు. ధార్మిక భవనానికి సుమారు 50 నుండి 60 లక్షలు వ్యయమైనట్లు ఆయన తెలియజేశారు.దాతలను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు దీపోత్సవములు నిర్వహించారు. ప్రతి సోమవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్రతంలో సుమారు 98 జంటలు పాల్గొన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ గావించారు. కార్యక్రమంలో వకులా మాత కళ్యాణమండపం నిర్మాణదాత తుళ్ళూరు కోటేశ్వరరావు, ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు,వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు ఉప్పల శ్రీనివాస్, పర్యవేక్షకురాలు కే విజయ కుమారి, ఉప్పల రాజేష్ శర్మ, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## విజయవంతమైన సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

### -నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ.

**అక్షర విజేత ఖమ్మం:**



ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలు విజయవంతంగా ముగిసినాయి . మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అనిపించింది . కులాలకు అతీతంగా , మతాలకు అతీతంగా , ప్రాంతాలకు అతీతంగా సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . తెలుగువారి ఆచార సంప్రదాయాలకు ప్రతీక వనభోజనాలు . ప్రతి సోదరీమణి ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో అలరించడం జరిగింది . సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు మన సంస్కృతిని సాంప్రదాయాలను కట్టుబాట్లను తెలియజేశారు . వనభోజనాలు అంటే వనములో అందరము కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా కుల మత తేడాలు లేకుండా అందరం కలిసికట్టుగా సంతోషదాయకంగా కలిసి భోజనం చేయడము . ఖమ్మం సఖిజాతీయ మహిళా మండలి సోదరీమణులు పెద్ద మొత్తంలో పాల్గొని సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలను విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .



## కొండపాకలో మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి అంత్యక్రియలు

**అక్షర విజేత కొండపాక**



దొమ్మట మాజీ ఎమ్మెల్యే దొమ్మట రామచంద్రారెడ్డి అంత్యక్రియలు సోమవారం కొండపాకలో అశ్రు నాయనాల మధ్య నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం రాత్రి హైదరాబాద్ లో మృతి చెందాడు. ఆయన భౌతిక ఖాయానికి మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, ప్రశాంత్,నూనెకుమార్,రామకృష్ణారెడ్డి,మహిపాల్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మీలా మహదేవ్



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ గ్రూప్స్ అధినేత మీలా మహదేవ్ అన్నారు. ప్రజలందరికి అందుబాటులోకి ఉండేలా నూతన భవనంలోకి మార్చిన ఎం.జి.రోడ్ యూనియన్ బ్యాంకు బ్రాంచిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు అధికారులు ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. యూనియన్ బ్యాంకు ఎంజి రోడ్ బ్రాంచిని సూర్యాపేట, పరిసర అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టన నడిబొడ్డుకు మార్చడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.హనుమంతరెడ్డి, ఎజీఎంలు టి.సర్వేష్, ఎన్.సుధాకర్రావు, బ్రాంచి హెడ్ బి.లక్ష్మీజీలతో పాటు బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎంఎల్ సి ముసాయిదా జాబితా

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**




టీచర్స్ మరియు పట్టభద్రుల ఓటరు ముసాయిదా జాబితాని స్థానిక పోలింగ్ బూత్ గవర్నమెంట్ హై స్కూల్ (ఓల్డ్) తె/మి. ఉ /మి నందు పబ్లిష్ చేయడం జరిగింది. తహసీల్లార్ ఆఫీస్ నందు కూడా ఓటరు జాబితా అందుబాటులో ఉంటుంది అని కాగజ్ నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేది లోపు తహశీల్దార్ ఆఫీస్ కాగజ్ నగర్ నందు సంప్రదించగలరని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధింపు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



పోక్సో కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. ఒక మైనర్ బాలికకు మభ్య పెట్టి, అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి ప్రయత్నించిన సంఘటన క్రైమ్ నెంబర్ 66/2024 కేసులో నిందితుడు వరికుప్పల మహేష్ తండ్రి ఎల్లయ్య వయస్సు 25 సంవత్సరాలు కులం బిసి - వడ్డెర వృత్తి గ్రామపంచాయతీ కార్మికుడు, గడ్డ మల్లయ్యగూడ మండలం యాచారం రంగారెడ్డి జిల్లా వాసికి పోక్సో చట్టం ప్రకారం ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని సోమవారం దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.25,000/- జరిమానా విధించబడింది. బాధితురాలికి నష్టపరిహారం రూ.5,00,000/- అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేష్ కుమార్ వాదనలు వినిపించారు.

## సీసీ రోడ్లకు నిధులు మంజూరు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ధన్వాడ**

మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ నుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ వరకు , గాంధీచౌక్ రోడ్డు నుండి కుర్వ గేరి వరకు సిసీ రోడ్ల కు 60 లక్షల నిధులు మంజూరయ్యాయని ఏఈ ప్రవీణ్ కుమార్ చిట్టెం మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు రేపు ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తారని పార్టీ నాయకులు తెలుపడం జరిగింది.

## లగచర్ల గిరిజనులపై అక్రమ కేసులకు నిరసనగా



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

మహబూబాబాద్ లో జరిగే ధర్నాకు వెళుతున్న కేటీఆర్ మద్దతుగా సూర్యాపేట శాసన సభ్యులు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి బయలుదేరిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లవకుశ బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రచార కార్యదర్శి బొలిశెట్టి మధు బిఆర్ ఎస్ పార్టీ 47 వ వార్డ్ అధ్యక్షులు ఖమ్మంపాటి రేణు బాబు బిఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు మీలా వంశీ ఈ కార్యక్రమానికి 47 వార్డు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు మేందికార్ సందీప్ భూపతి కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పందులను దొంగతనంగా ఎత్తుకెళ్లిన నిందితుల అరెస్టు



**అక్షర విజేత కొండపాక**

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పందుల కొట్టం నుంచి పందులను చోరీ చేసిన నిందితులను సోమవారం అరెస్టు చేసినట్టు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి వెల్లడించారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గజ్వేల్ కు చెందిన పర్వతం నర్సింలు, భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన నల్గొండ రాము, మేడ వీరన్న, నల్గొండ వీరన్న, గజ్వేల్ కి చెందిన దుప్పతి సాదుల్ల, నూనె రమేష్ లు కలిసి పందుల చోరీకి పాల్పడ్డారు. వీరు జిల్లాలోని పెద్ద గుండవెల్లి, మిట్టపల్లి, వర్గల్ , గౌరారం , అంగడి కిష్టాపూర్, కొడకండ్ల తదితర ప్రాంతాల్లో పందుల కుటుంబంలోని పందులను రాత్రిళ్ళు వాహనాల్లో వేసుకొని చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన పందులను సోమవారం వాహనంలో తరలిస్తుండగా కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీనివాస ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేయగా పట్టు పడ్డారు. వారి వద్ద నుంచి 13 పెద్ద పందులు, 20 చిన్న పందులు 75 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొనిగజ్వేల్ కు చెందిన పర్వతం నర్సింలు, భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన నల్గొండ రాము, మేడ వీరన్న, నల్గొండ వీరన్న లనుఅరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్టు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఏసిపి వివరించారు.

# మహిళలపై హింసకు వ్యతిరేకంగా సదస్సు, ఐద్వా






**అక్షర విజేత ఖమ్మం :**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటీఆధ్వర్యంలో ఖమ్మం ప్రియదర్శిని కళాశాలలో సంఘం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అధ్యక్షతన సదస్సు జరిగింది .ఈ సదస్సులో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ , జిల్లా కార్యదర్శి బండి పద్మ హాజరై మాట్లాడుతూ రోజు దేశంలో ఏదో ఒక రూపంలో మహిళల మీద హింస, అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని పాలకులు ఎవరు మారినా మహిళలపై జరిగే హింసని అరికట్టలేకపోతున్నారని వారు ఆవేదన చెందారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. మహిళలపై అత్యాచారాలకు హింసకు మూల కారణమైన మద్యం ,డ్రగ్స్ ,మత్తు పానీయాలను ,పబ్బులను, నియంత్రించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మనుధర్మ శాస్త్రాన్ని ఆచరణలోకి తేవాలని మహిళలు వంట ఇంటికే పరిమితం కావాలని భర్తకు సేవ చేయడం పిల్లలను కనడం మాత్రమే భార్య పనిఅని ప్రచారం చేయడం మహిళలపై జరుగుతున్న హింసకు ప్రధాన కారణం అన్నారు. చట్టాలు ఎన్ని చేసినా రాజకీయ అధికారం ఉన్న నాయకులకు, డబ్బున్న వాళ్లకు చుట్టాలుగా మారాయని మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నాయని వారు విమర్శించారు. మహిళా సాధికారతకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని, మహిళల ఆరోగ్యానికి ,విద్యకు ,కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించి వారికే ఖర్చు పెట్టాలని,వారు కేంద్ర, రాష్ట్ర ,ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళా సాధికారత కోసం మహిళా రక్షణ కోసం మహిళలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధపడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మెహరునిసా బేగం, జిల్లా నాయకురాలు పెంట్యాల సుమతి , బి,పద్మ ,బి ఉష ,ఈ సీతమ్మ ,సావిత్రి ,సత్యవతి ,ఉమా , తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

ఆధ్వర్యంలో న్యాయవాదులు తో సమావేశమైన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పటేల్ రమేష్ రెడ్డి వారిని న్యాయవాదులు ఘనంగా సన్మానించడం జరిగింది.

**ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ...**

సూర్యాపేట జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.సూర్యాపేట జిల్లా కోర్టు న్యాయవాదులందరినీ నాగార్జునసాగర్ బుద్ధవణం ని సందర్శించవలసిందిగా కోరారు దానికి తెలంగాణ పర్యాటకశాఖ తరపున తగ్గిన ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పటేల్ రమేష్ రెడ్డి షఫీ ఉల్లా ధర్మాజన్ తదితరులు పాల్గొన్నారు










## తెలంగాణ చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024లో

# మా పాఠశాల విద్యార్థుల విజయయాత్ర..

**అక్షరవిజేత,కంగ్టి :**

నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో ఈరోజు నిర్వహించిన తెలంగాణ చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024లో జిల్లా పరిషత్ హై స్కూల్ కంగ్టి విద్యార్థులు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో రెండవ బహుమతులు సాధించడం గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల విజయం పాఠశాల స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లింది.

**తెలుగు మీడియం విభాగంలో రెండవ బహుమతి గెలిచిన విద్యార్థులు:**

1. భాగ్య2. పార్వతి3. తనూజ

ఇంగ్లీష్ మీడియం విభాగంలో రెండవ బహుమతి గెలిచిన విద్యార్థులు:1. ముస్కాన్2. మహిన్3. శివ నంద

ఈ విజయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరామిరెడ్డి గారి సారథ్యం, గణిత ఉపాధ్యాయులు ఆర్. యశ్వంత్ మరియు ఎన్. అంబాజీ గార్ల పర్యవేక్షణతో సాధ్యమైంది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయానికి కీలకమైంది.డివిజన్ కన్వీనర్ రాథోడ్ రాములు మరియు రాథోడ్ రవీందర్ గార్లు బహుమతులు అందజేశారు. విజేతల తల్లిదండ్రులు ఆనందంతో కళ్లు మెరిసిపోయాయి. విద్యార్థులు ఈ విజయాన్ని మరింత పెద్ద స్థాయిలో కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పోటీ విద్యార్థుల ప్రతిభను



మెరుగుపరచడంలో, తమ జ్ఞానం, నైపుణ్యాలను పరీక్షించుకోవడంలో కీలక పాత్ర పోషించింది. పాఠశాల యాజమాన్యం విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించాలని ఆకాంక్షించింది.ఈ విజయం పాఠశాల పేరు ప్రతిష్ఠను పెంచడంలో కీలకమైంది. తెలంగాణ చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఒక ఉత్తమ వేదికగా నిలిచింది.

## అరేనా హెూటల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

జి -అరేనా హెూటల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి స్టేజీ సమీపంలో జాతీయ రహదారి వెంట తెలంగాణ టూరిజం ప్లాజా ఆధ్వర్యంలో నిర్మాణం చెపుడుతున్న జి అరేనా హెూటల్ నిర్మాణ పనులు సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ టూరిజం ప్లాజా నుండి హెూటల్ అద్దెకు తీసుకున్న సతీష్ ను సాధ్యమైనంత త్వరగా హెూటల్ నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని చెప్పారు. హెూటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం





తరుపున తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాగా హెూటల్ నిర్వహకుడు సతీష్ జనవరి 4 వరకు హెూటల్ నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకవస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్లు షపి ఉల్లా, వెలుగు వెంకన్న, వల్దాసు దేవేందర్, నాయకులు తండు శ్రీనివాస్, పారూక్, ధర్మా, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

26 మంగళవారం , నవంబర్ 2024

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి౦1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**అక్షర విజేత ఖమ్మం:**

ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి౦1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పలు

**-మీ ఇంటి బిడ్డగా పని చేస్తా.**

**-నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా.**

**-30వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ**

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న వనపర్తి నియోజకవర్గ ప్రజల ఇంటిబిడ్డగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 సంవత్సరాల బి ఆర్ యస్ పాలన తర్వాత 7 లక్షల 20 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలు తీయించారని ఎమ్మెల్యే అన్నారు.నాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే పాలన కొనసాగించేవాడని, నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఎల్లవేళలా సెక్రెటరీ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెరువులు కట్టలు అంటూ దోచుకున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి వనపర్తి పట్టణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్లు నిరుపేదలకు ఏ విధంగా ఉపయోగపడతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు అదే ప్రజాధనాన్ని పట్టణంలోని అభివృద్ధి పనులకు ఖర్చు చేసి ఉంటే పట్టణం నేడు కళకళలాడుతూ ఉండేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,బి బిలిఉచిత కరెంటు, నిరుపేదలకు 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు,రాయితీ వంట గ్యాస్ సిలిండర్లు, రుణమాఫీ రైతు భరోసా ఇలాంటి పథకాలను అమలు చేసి నిరుపేదలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలకు ఏం చేయాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని ప్రాజెక్టులు కట్టడం ఇల్లు కట్టించడం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ముందంజలోనే ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి గారి సర్కార్ ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డును ఇవ్వబోతుందని దాంతో అన్ని రకాల ప్రభుత్వ సేవా పథకాలను మనం పొందవచ్చునని ఆయన అన్నారు 10 సంవత్సరాలుగా నిరుద్యోగులను %దీ=వా% పార్టీ గాలికి వదిలేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 52,000 ఉద్యోగాలను భర్తీ చేసిందని ప్రైవేట్ పరంగా సైతం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను స్థాపించి నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ కల్పన కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు మహిళల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు, పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులు తయారీ లాంటి కార్యక్రమాలను చేపట్టి మహిళలను కోటీశ్వరులు చేయబోతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు పింఛన్లు అందిస్తున్నామని చెప్పి పదేళ్లుగా పెండింగ్లో పెట్టిన అర్హతలు ఉన్న లబ్ధిదారులు అందరికీ అది త్వరలోనే పింఛన్ పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి ఇళ్లల్లో ఉన్న అన్నదమ్ముల మధ్య భూ తగాదాల చిచ్చు రగిలించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో భూ సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరిస్తుందని ఆయన వివరించారు.

నాలుగు సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ కౌన్సిలర్ జెడ్ పి టి సి లు




అందరూ కాంగ్రెస్ పార్టీ వారే ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన ప్రతి ఒక్కరిని మీరు గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందే తప్ప ముందుకెళ్లదని దయచేసి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా పాటుపడాలని ఆయన సూచించారు.

ఈనెల 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు వస్తున్నారని ఇట్టి మీటింగును విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు అమృత్ స్కీం ద్వారా వనపర్తి నియోజకవర్గంలో 73 కోట్ల రూపాయలతో తాగునీటి అదనపు నిర్మాణాలను చేపడుతున్నామని దాంతో భవిష్యత్తు 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య రాకుండా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 379 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 37943964 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు అదేవిధంగా 229 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 44,91500 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్, పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సింగిల్ డైరెక్టర్లు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారులిబి

# డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

**అక్షర విజేత నారాయణపేట/ఉట్కూర్**

మండల కేంద్రంలో యువత ప్రతి ఒక్కరు భారతరాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి అని ఎస్సై కృష్ణంరాజు అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో మదకద్రవ్యల నియంత్రణ రాజ్యాంగ దినోత్సవం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు చట్టాలు ఆదేశిక సూత్రాలు. ప్రాథమిక హక్కులను ఆవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ మంజునాథ్. అధ్యాపకులు పాల్గొన్నారు..




## తెలంగాణ ఉద్యమకారుల మహాపాదాయాత్ర ను విజయవంతం చేయండి



**-తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు.**

**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఈనెల 27 , 28 తేదీ లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని కోరుతూ ఈ మహాపాద యాత్ర చేయడం జరుగుతుంది . ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వం లో ప్రారంభం కాబోతుంది . కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ మహాపాద యాత్ర విజయంతం చేయుటకై ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనీ తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం కి కనువిప్పు కలిగేలా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో రవిచంద్ర చౌహాన్ , రాచమల్లు ఉమా యాదవ్ , వడ్డే బోయిన వరలక్ష్మి , పెళ్లూరి విజయ కుమార్ , కామని అనంతలక్ష్మి , స్వరూప , పద్మ,ధనలక్ష్మి , ఆకారపు కృష్ణ వేణి, యకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు .

## శతాధిక వృద్ధుని కన్నుమూత

**అక్షర విజేత నర్సింహులపేట**



నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన ఎండి యాకూబ్ అలీ(106 సంవత్సరాలు) నర్సింహులపేట పరిసరప్రాంత ప్రజలకు విద్యార్థులకు అతని పేరు తెలియని వారంటూ లేరు అనడంలో అతిశయోక్తి లేదు నర్సింహులపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యవస్థ1955 లో వచ్చినప్పటి నుండి1993 పదవి విరమణ పొందే వరకు పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారు, అతను నేర్పిన క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులు ప్రేరణ పొంది ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతాధికారులుగా, ఉత్తమ పౌరులుగా పేరు ప్రఖ్యాతలు గావించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుటలో తోడ్పాటు అందించి తల్లిదండ్రుల యొక్క మన్ననలు పొందిన ఎండి యాకూబ్ అలీ సోమవారం రోజున కన్నుమూశారు, ఈ విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి ఒకింత కన్నీటి పర్యంతం చెందారు.

# కర్మ లఘుచిత్రం విడుదల




**- లఘు చిత్రం నిర్మించడం అభినందనీయం**

**అక్షరవిజేత కోదాడ**

కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన లఘు చిత్రం నిర్మించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శ్రీ వెంకటేశ్వర మూవీ మేకర్స్ బ్యానర్ పై మచ్చ లిఖిత సమర్పణలో నిర్మాత మచ్చ ఉపేందర్ సారధ్యంలో నిర్మించిన కర్మ లఘు చిత్రం ను చిత్ర బృందం సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి దర్శకుడు తిరుప్ ఏర్పుల సమాజాన్ని మేలుకొలిపే ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలతో చిత్రాలను తెరకెక్కించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,తెరా సాంస్కృతిక వ్యవస్థాపక మండలి అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు,కొట్టే సైదేశ్వర రావు, దర్శకుడు తిరుప్ ఏర్పుల, సినిమా నిర్మాత మచ్చ ఉపేందర్,గంధం యాదగిరి, పిడతల శ్రీను, పంది తిరపయ్య, గుండె పొంగు రమేష్, బుడిగం నరేష్,వేలాద్రి, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసమాజ్ పార్టీ కలెక్టరేట్ ముందు ధర్నా



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది. ప్రతి బిడ్డకి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి లేదా ప్రతి బిడ్డకు కేజీ నుంచి పీజీ వరకు సంవత్సరం లక్ష రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి. నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలి లేదా ప్రతి వ్యక్తికి ప్రభుత్వం సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు, ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలి. 25 శాతం విద్యకు, 25 శాతం వైద్యానికి, 25 శాతం నిధులు ఉపాధికి కేటాయించాలి.అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరా వ్యవసాయ భూమి ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్ రెహమాన్, రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర నాయకులు తులసి గారి రవీందర్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్లు గంటల వెల్లి రాకేష్, గుండ్రపల్లి అమరేందర్, జిల్లా నాయకులు వంకేశ్వరం రమేష్, నర్సిరెడ్డి, భవాని శేఖర్, గజ్జల భాస్కర్, నరేష్, లింగస్వామి, స్టాలిన్ రవీంద్ర, శ్రీకాంత్, అనోక్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మండలలో హిందూ జాగరణ రథయాత్ర

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



ధర్మ జాగరణ చేపట్టిన అధ్వర్యంలో హిందూ జాగరణ రథయాత్ర సోమవారం మల్యాల మండలంలోని తక్కళ్లపెల్లి,లంబాడిపెల్లి,తాటిపెల్లి, సర్వపూర్,బల్వంతాపూర్ మీదుగా మల్యాలలోకి ప్రవేశించింది.గ్రామ పొలిమేరకి ప్రవేశించగానే కోలాటాల మధ్య శివ పార్వతులు ఉన్న రథాన్ని ఆహ్వానించి గ్రామంలో దేవాలయం వద్ద ల్,గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద కానీ ఉత్సవ విగ్రహాలకి మహా హారతి ఇచ్చారు. అనంతరం వక్త సందేశం అందించారు.అనంతరం తరువాతి గ్రామానికి రథయాత్ర ప్రయాణం బయలుదేరింది,ఈ రథయాత్ర ముత్యంపేట మీదుగా కొండగట్టుకు చేరుకుంటుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మల్యాల మండల శాఖ వారు తెలిపారు.

## పాఖల రైతు మిత్ర సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్

**అక్షర విజేత, నర్సంపేట :**



పాఖాలా రైతు మిత్ర సంఘం వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, జగన్మోహరెడ్డి పాఖాలా రైతు సంఘం ఏం ఏ సి ఎస్ పెద్దమ్మగడ్డ కు చెందిన ధాన్యం కొనుగోలు సెంటర్లో మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు ని సన్మానించిన సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాలకవర్గం. ఈ కార్యక్రమంలో పాకాల రైతు మిత్ర సంఘం అధ్యక్షులు గులాంబాబా, ఉపాధ్యక్షుడు బిక్షంరెడ్డి, కోశాధికారి దేవులపల్లి నర్సింహారావు, మందలపు శ్రీనివాసరావు, వల్లెపు శ్రీను, మధుసూదనరెడ్డి, వీరాస్వామి, యాదగిరి, లింగారెడ్డి, లక్షనర్సింహారెడ్డి, కొమురయ్య, వెంకటరెడ్డి, వాసుదేవారెడ్డి, శ్రీను, కోటేశ్వర్, కృష్ణారావు, సత్తిరెడ్డి, సంజీవరెడ్డి, సోమయ్య, రైతులు, హమాలీలు సభ్యులు పాల్గొన్నారు.

## లింగాపూర్ వైన్స్ ను ఊరు మధ్య నుండి తీసివేయాలి

**అక్షర విజేత కడెం :**



మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఊరి మధ్యలో నుండి వైన్స్ తీసివేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాపూర్ గ్రామంలో స్కూలుకు 200 మీటర్ల దూరంలో గ్రామ నడిబొడ్డున ఇళ్ల మధ్యల వైన్ షాప్ ఉండడంతో తాగిన మందుబాబులు ఇండ్ల ముందర ఉన్న కార్ల అద్దాలు పగలగొడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వెంటనే వైన్స్ను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

### - గ్రామీణ వైద్యుల జిల్లా కొకన్వీనర్ జలగం రమేష్

**అక్షర విజేత, నర్సంపేట :**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ ల పిలుపు మేరకు 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ మహా సంకల్ప పాదయాత్ర ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ఆర్ఎంపి ల కొకన్వీనర్ జలగం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకారులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని అన్నారు.జార్కండ్ తరహాలో ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి ఒక్క ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉండాలని కోరారు.

## స్థానికులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇసుక అందుబాటులో ఉండేలా

# నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి..

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**

భూపాల పల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఇళ్లు నిర్మించుకునేందుకు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అభివృద్ధి నిర్మాణ పనులకు ఇసుక అందుబాటులో ఉండేలా నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం సాయంత్రం భూపాలపల్లి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, మైనింగ్ ఏడీ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ ఇతర జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామాలల్లో ప్రజలు ఇళ్లు నిర్మించుకునేందుకు తప్పనిసరిగా అనుమతి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ఇసుక మైనింగ్ నిబంధనలు - 2015 ను ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. నియోజకవర్గంలో కొంత మంది రాత్రి వేళల్లో పక్క నియోజకవర్గాలకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాలలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పంచాయితీ సెక్రటరీల ద్వారా రసీదును పొంది



ఇసుక తరలించాలని తెలిపారు.టేకుమట్ల - రాఘవరెడ్డిపేట మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద నిల్వ అన్న ఇసుకను తీసేందుకు రిపోర్ట్ ను తయారు చేసి ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే కోరారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**అక్షర విజేత ఖమ్మం:**

ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై..అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ.. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు సీతారాములు,



మేఘటి శ్రీనివాస యాదవ్, జూలకంటి సంజీవరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మైనారిటీ నాయకులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన అనుమతి పత్రాలు లేని మహాలక్ష్మి రైస్ మిల్ కు నోటీసులు...





### -గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న రైస్ మిల్ యాజమాన్యం..

**అక్షర విజేత ఖానాపూర్ :**

దస్తురాబాద్ మండలంలోని బూత్కూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న మహాలక్ష్మి రైస్ మిల్ నిర్మాణానికి సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో సోమవారం దస్తురాబాద్ మండల పంచాయతీ అధికారి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు భూత్కూర్ గ్రామ పంచాయితీ సెక్రటరీ అనిల్ మహాలక్ష్మి రైస్ మిల్ యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ రమేష్ రెడ్డి తెలియజేస్తూ బూత్కూరు గ్రామపంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి రైస్ మిల్ యజమాన్యం డిటిపిసి ద్వారా అప్రూవల్ పొందారు. డిటిపిసి అధికారుల నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి పర్యావరణ అనుమతుల కింద మూడు శాతం బెటర్మెంట్, బిల్డింగ్ అనుమతి, డెవలప్మెంట్ చార్జీల కింద 44506 రూపాయలు చెల్లించాలి. కానీ వీటికి విరుద్ధంగా గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ చెల్లించకుండానే పనులు చేపట్టడం సరైన పద్ధతి కాదని రైస్ మిల్ యాజమాన్యానికి నోటీస్ లు ఇచ్చామన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పూర్తి అనుమతులు పొందిన తర్వాతే రైస్ మిల్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు.

## అనుమతులు లేని పాఠశాలల పేరుతో ఐ.డి కార్డ్స్

### -కొట్టించి సమాజంలో మోసాలకు పాల్పడుతున్న వైష్ణవి హై స్కూల్ ని మూసి వేసి మోసాలకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యం మరియు దానికి సహకరించిన వ్యక్తులని కఠినంగా శిక్షించాలి. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.

**అక్షర విజేత, జనగామ :**



ఈ రోజు జరిగిన ప్రజా వానిలో అభి గౌడ్ జిల్లా కలెక్టర్ గారికి వివరిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జనగమలోని ప్రజలు అనుమతులు లేని పాఠశాలలకు లక్షల్లో ఫీజులు కడుతూ మోసపోతున్నారన్నారు. విషయానికి వస్తే జనగామలోని వైష్ణవి హై స్కూల్ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక దగ్గర నుండి ఇంకొక దగ్గరకి మార్చడమే కాకుండా నిబంధనలకి విరుద్ధంగా వైష్ణవి పాఠశాల పెరు మీద అనుమతి తీసుకొని శ్రీ చైతన్య హై స్కూల్ ని నడుపుతూ ప్రజలని మోసం చేస్తున్నారు. ఆ పాఠశాలకు బిల్డింగ్ షిఫ్టింగ్ పెర్మిషన్ లేదు ఫైర్ సేఫ్టీ లేదు ఇక రాదు ఇవ్వము అని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారాలు కూడా బద్దలు కొట్టినట్లు తెల్చి చెప్పారు. అయిన ఆగని శ్రీ చైతన్య పాఠశాల దొంగలు దొంగతనంగా ఫైర్ సర్టిఫికెట్ ని ఫోర్జరీ చేసి మళ్ళీ మోసం చేయడానికి ప్రయత్నించగా అది ఫోర్జరీ అని మేము నిరూపించగా వారిపై కేసు నమోదు చేశారు.

# కుటుంబ సమగ్ర సర్వేకు సహకరించండి

### - షాబాద్ ఎంపీడీఓ అపర్ణ

**అక్షర విజేత షాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వే కోసం మండల ప్రజలంతా పూర్తి సహకారం అందించాలని షాబాద్ ఎంపీడీఓ అపర్ణ విజ్ఞప్తి చేశారు. షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆమె, ప్రజలు సర్వే ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వం అందించే అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీల ప్రజలంతా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈనెల 26లోపు మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు అందించి సర్వేను పూర్తి చేయాలని కోరారు. ఇప్పటి వరకు 98 శాతం సర్వే పూర్తి అయ్యిందని, ఇంకా వివరాలు ఇవ్వని వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు లేదా సమాచారం కోసం 9949995469 నెంబరుకు సంప్రదించవచ్చు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## -మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

**అక్షర విజేత, ములుగు ప్రతినిధి :**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా సమితి సమావేశం గున్నాల రాజకుమారి అధ్యక్షతన రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరిగినది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ,గత 22 సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టిన పెట్టుబడి బిల్లులు, వేతనాలు, నెలల తరబడి పెండింగ్లో ఉన్నా వంటలు చేస్తున్న వంట కార్మికులను రక రకాల కారణాలు చూపుతూ ఇంకా కొందరు అధికారులకు నచ్చక పోయినా వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు,9,10, తరగతుల విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, అయిదు నెలలు గా వంట బిల్లులు పెండింగులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు మార్కెట్లో పెరిగిన ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున, కోడిగుడ్ల కైతే ప్రభుత్వం రూ, 5 -లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7 కు లబిస్తుందని, మరి రెండు రూపాయలు నష్టం ఎవరు భరించాలి అని అన్నారు. గత పది సంవత్సరాలుగా మెనూ చార్జీలు పెంచకపోతే, విధ్యార్థులకు మెనూ ప్రకారం,నాన్యమైన బోజనాలు ఎలా అందిస్తారనీ అన్నారు. ఈ కారనాలు పరిగణనలోకి తీసుకోకుండా వంట కార్మికుల పై అభాండాలు మోపడం, ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా, ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని కోడిగుడ్లు, గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చేయని తప్పులను చేసినట్లు చూపించి కార్మికులను తొగించకూడదనీ అన్నారు. ఈ సమావేశం అనంతరం కలెక్టర్ కార్యాలయం లోని సూపరింటెండెంట్, డిఇఓ లకు వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జనగాం రజిత, ప్రధాన కార్యదర్శి దాసరి సరోజన, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సభ్యులు కుడుముల సమ్మక్క,సరోజన,పౌర రాధ,మాలగాని కమలక్క, లావణ్య, పద్మ, లలిత, కౌసల్య, ఆసరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# నాయక పోడ్ ల చరిత్ర మొత్తం గట్టమ్మ మూలం తో మూడి పడి ఉంది





## - డైరెక్టర్ కాక నర్సింగరావు, జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు -గట్టమ్మ గుట్టపై పురాతన మూలం నీ గుర్తించిన పరిశోధన బృందం -ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

ములుగు గట్టమ్మ వారసులు కొత్త సురేందర్, నాయక పోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు శ్రీ సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ పరిశోధన బృందం గట్టమ్మ మూలం పై చేసిన పరిశోధనలో అనేక విషయాలు బయటికి వచ్చాయి చరిత్ర లేదు గట్టమ్మ నాయక పోడులది కాదు అనే క్రమం లో, కొన్ని వేల సంవత్సరాల చరిత్ర నీ కొండ గృహాల్లో ఉందని నిర్ధారణ చేశారు. మా పరిశోధన కేంద్రం సేకరణ చేసిన తాల పత్రం మూలం లో ఉన్న ఆధారంగా 4 కిలోమీటర్ల పాటు, అడవిలో నడిచి పురాతన చరిత్ర కలిగిన 5 కొండలను, 3 కొండ గృహాలను, కొలనును, కోనేరు నీ, పాత గద్దెను గుర్తించటం జరిగింది. పూర్వ కాలం లో ములుగు గ్రామం నీ మొదట గా పొందించిన వారు "కొత్త" అనే ఇంటి పేరు గల వారు ఈ జాతర నిర్వహణ ఈ కొండ ప్రాంతం లో నడిపినారని బృందం నిర్ధారణ చేసింది. దీనిలో భాగంగా ఈ రోజు ఘట్టమ్మ గుట్ట పై వీటిని సేకరణ చేయటం జరిగిన. పరిశోధన అంశాలను పుస్తక రూపం లో తీసుకు వచ్చి పూర్వ చరిత్ర నీ బ్రతికించ నున్నట్లు పరిశోధన కేంద్రం డైరెక్టర్ కాక నరసింగా రావు, జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు, మేడారం ఆదివాసి మ్యూజియం అసిస్టెంట్ క్యురేటర్ కురసం రవి, ఇర్ప ప్రభాకర్ లు అన్నారు.గట్టమ్మ దేవర పూర్వం మేడారం సమ్మక్క తల్లి కి అంగ రక్షకులుగా ఉన్న అయిదుగురు వ్యక్తులలో ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు, లక్ష్మి దేవర చరిత్ర కూడా చాలా పురతమైనది అని అన్నారు. నాయక పోడు తెగ లోని పూర్తి వంశ వృక్షం, గోత్రాల ఏర్పాటు, తెగ లోని ఇంటి పేర్లు ఎలా వచ్చాయి అనేది కూడా అక్షర రూపం తీసుకు వస్తాం అన్నారు. నాయక పోడు జాతి మొదటి వ్యక్తి అజరయ్య – లక్ష్మి దేవి వారికి పుట్టిన కొడుకులు 1,ధర్మరాజు ( అంజయ్య) నాయక పోడు గోత్రం2,భీమరాజు ( గట్టయ్య ) కొర్ర గోత్రం 3,అర్జున్ రాజు ( చెంచయ్య) మాధిల గోత్రం 4,నకల రాజు ( గురువయ్య)

పడుపునీల గోత్రం 5,సహాదేవ రాజు( దారయ్య ) నల్ల నీల గోత్రం అని అన్నారు ఇలా వీరి చరిత్ర నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం పేర్కొంది.

గట్టు పెల్లి వాల ఆడబిడ్డ గట్టమ్మ నీ గట్టయ్య చేసుకోవడం వలన "కొత్త" అనే వంశం ఏర్పడింది అందుకే అందుకే గట్టమ్మ తల్లి ఈ వంశస్థుల నేటికీ కొలుస్తున్నారు. చిత్ర లిపి కి సృష్టి కర్తలు, లోగో శిలబిక్ బొమ్మలు వేసే విధానం నేర్పింది నాయక పోడ్ తెగ అన్నారు. గొంతెమ్మ గుట్ట కోటలు, గాంధారి ఖిల్లా, ఇంకా రాష్ట్రం లో ఉన్న అనేక చారిత్రక అంశాలను ఈ పుస్తకం లో పొందు పరుస్తాం అన్నారు ఈ అంశాలపై తెగ ప్రతి నిధులతో ఇంకా లోతుగా చర్చించి అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం కూడా లక్ష్మి దేవరల గుళ్ళ రక్షణకు పాటు పడాలని సంస్కృతి నీ రక్షించాలని, గట్టమ్మ సన్నిధిలోమ్యూజియం ఏర్పాటు చేయాలని పరిశోధన కేంద్రం పేర్కొంది. ఈ పరిశోధనలో సెంటర్ సభ్యులు గట్టి పల్లి అర్జున్,కాక నితిన్, ఉనెనీ మధు, గట్టమ్మ ప్రధానాపూజరులు కొత్త సదయ్య , కొత్త లక్ష్మయ్య అరిగెల సమ్మయ్య ఆకుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి



## -ప్రజావాణిలో కలెక్టర్ కు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నేతల వినతి

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :**

గత 20 ఏళ్లుగావైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం లను ఎలాంటి రాత పరీక్షా లేకుండా రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం ల జే ఏ సి నాయకురాళ్ళు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం జగిత్యాలలో ప్రజావాణిలో ఏ ఎన్ ఎం లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాండ్ల మధురిమ మాట్లాడుతూ గత మా సమస్యలు ను పరిక్షించడానికి ఏడాది క్రితం ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నేటికి సమావేశం కాలేదనివాపోయారు. సర్వీస్ ప్రకారం వెయిటేజ్ కింద 50 మార్కులు ఇవ్వాలని,వయే పరిమితిని ఎత్తివేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎక్స్గ్రేషియ, ఆరోగ్యాభిమ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతకుముందు ఏ ఎన్ ఎం లు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సాధుల వసంత, నీరజ, పద్మ, స్వరూప, జ్యోతి, మధులత,, ఉమారని, సుప్రియ,ఉజ్వల, శారదా, మేరీ, ఎలిజబెత్, రాజశ్రీ, సునీత, ఇంద్రాణి, సుమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన బిర్రం



## - ఆపదలో ఉన్న వారికి ఆపద బాంధవుడైన సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, అశ్వారావుపేట :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని పాల గుంపు గ్రామంలో గిరిజన కుటుంబాలకు కార్తీక మాసం మరియు చలికాలం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లో పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు మండల పరిధిలోని ఉన్న ఏజెన్సీ ప్రాంతమైన పాలగుంపు గ్రామంలో సుమారు 38 కుటుంబాలకు దుప్పట్లను ఆయా గ్రామంలో ఉన్న 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు కలిగిన వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇటువంటి సందర్భంలో గ్రామంలోనూ వృద్ధులు చలికాలంలో పడుతున్న ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రతి గ్రామంలోనూ చేయటం జరుగుతుందని గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలను చేస్తున్న సందర్భంలోనే ఈ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో అది గమనించి వృద్ధులకు దుప్పట్లో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో పండా రాజులు కాకా సత్యనారాయణ సున్నం వెంకటేశ్వరరావు, గొంది కృష్ణ, గొంది వెంకటేశ్వరరావు.కాకా మధు.కిరణ్. తదుపరులు పాల్గొన్నారు.

# గూడులేని పేదలకు మద్దతుగా నిలిచిన ఆదివాసీ నాయకులు తంబల్ల రవి



## -తొమ్మిది రోజులుగా ఇళ్ల స్థలాల కోసం ధర్నా చేస్తున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే

**అక్షర విజేత, అశ్వారావుపేట :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం వినాయకపురం పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామం వద్ద ఇళ్ల స్థలాలు కావాలని తొమ్మిదో రోజు ధర్నా చేస్తున్నటువంటి నిరుపేదలు కు మద్దతు తెలిపిన ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొమ్మిది రోజుల నుంచి ఇళ్ల స్థలాల కోసం దీక్ష చేస్తున్న అధికారులు గానీ స్థానిక ఎమ్మెల్యే కానీ పట్టించుకోవడంలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని,ప్రభుత్వాలు మారుతున్న కూడా పేదల బ్రతుకులు మారడం లేదని ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అలాంటి పరిస్థితులే ఏర్పడ్డాయని ఇల్లు కావాలని రోడ్డు ఎక్కితే కేసులు బనాయిస్తున్నారని ధర్నా చేస్తున్న ఆదివాసీల వాహనాలు తీసుకెళ్లి స్టేషన్ లో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని.పెట్టిన కేసులు కూడా వెనకకు తీసుకోవాలని,ఆదివాసీ నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల జిల్లా అధ్యక్షురాలు జాన్ బి. తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి షాబాద్ పర్యటన

**అక్షర విజేత షాబాద్:**

చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాలల హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలనే సందేశాన్ని జోరుగా వ్యక్తం చేశారు. నగరంలో మాల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించబోయే మాలల సింహా గర్జన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 30 లక్షల మాలలు ఉన్నారని, వారు రెండో పెద్ద కులంగా ఉన్నప్పటికీ రాజకీయంగా మరింత గుర్తింపు అవసరమని పేర్కొన్నారు. తమ హక్కుల కోసం ఐక్యతతో పోరాడాలని మాలల భవిష్యత్తు ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చట్టానికి వ్యతిరేకంగా ఉంటామని స్పష్టం చేస్తూ, డిసెంబర్ 1న జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బత్తుల రా ప్రసాద్, చొక్కంపేట ఆంజనేయులు, ఆరుణ్ కుమార్, ప్రభాకర్, కిరణ్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయు) ములుగు జిల్లా కమిటీ నాయకులు.



**అక్షర విజేత, ములుగు ప్రతినిధి :**

ములుగు జిల్లా కేంద్రంలో, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను క్యాంప్ ఆఫీసులో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు చల్లగురుగుల రాజు, ఎనగందుల కొమురయ్య, రంజిత్, చుంచు రమేష్, ఆవుల వెంకన్న, పోన్నాల స్వామి, కవ్వంపల్లి అనిల్ కుమార్, రమేష్, సాంబరాజు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు
## ఉరుమడ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :**

సీనియర్ పాత్రికేయులు కోరుట్ల మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీనివాస్ చే కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి జూనియర్ సీనియర్ అనే భేదం లేకుండా మన ప్రెస్ క్లబ్ కుటుంబం లాంటి వాతావరణం ఏర్పాటుచేసి మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నూతన జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ అనతి కాలంలోనే మన ప్రెస్ క్లబ్ మంచి గుర్తింపు పొందడానికి అధ్యక్షులు ఎంతగానో శ్రమించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్ మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కత్తి రాజ్ శంకర్, బద్రి సృజన్ కుమార్, లావద్య రాకేష్ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలలో రెడ్ రిబన్ ఆధ్వర్యంలో డిబేట్ కాంప్టేషన్.




**అక్షర విజేత అరకులోయ :**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే డిసెంబర్ 1 సందర్భంగా సోమవారం కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు డిబిట్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే పుష్పరాజు గారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాలకు చెందిన పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు ఎన్ఎస్ఎస్ పిఓలు వై. విజయలక్ష్మి, ఎం అనిత కుమారి వ్యవహరించారు కార్యక్రమంలో ఆర్ఆర్సి మెంబర్స్ పి.సుందరి రాణి పాల్గొన్నారు.

## జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు
## మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

**అక్షర విజేత అరకులోయ :**




ఈనెల 22,23 తేదీల్లో జరిగిన అంతర్ కళాశాలలటిక్స్ పోటీలలో అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి అద్భుత విజయాలు సాధించి జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అత్యద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీలలో డిగ్రీ కళాశాల బీకాం విద్యనభ్యసిస్తున్న టి. జ్యోతిక జావలిన్ త్రో లో ద్వితీయ స్థానం, డిస్కస్ త్రో లో మూడవ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అలాగే బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న వి రాఘవి జావలిన్ త్రోలో తృతీయ స్థానాన్ని కైవాసం చేసుకొని జాతీయ పోటీలకు అర్హత సాధించిందన్నారు. జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన మహిళా కళాశాల విద్యార్థులు అక్కడ కూడా అత్యున్నత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించి అరకులోయ డిగ్రీ మహిళా కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇటువంటి పతకాలు సాధించి కళాశాలలు అడుగుపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శశి కుమార్, ధర్మారావు, బాలరాజు, డాక్టర్ బలరాం, పివివి ప్రసాద్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్తబా హెల్పింగ్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో









**-మెగా రక్తదాన శిబిరం ఎస్సై గఫర్ ప్రారంభోత్సవం**

**అక్షరా విజేత, తాండూరు :**

తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలోని ముస్తబా హెల్పింగ్ ఫౌండేషన్ ముస్తఫా అహ్మద్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో బషీరాబాద్ ఎస్సై గఫర్ రక్తదాన శిబిర కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బషీరాబాద్ మండలంలోని టిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని రక్తదానం ఒక జీవితాన్ని నిలబెడుతుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తెలిపారు. మండల టిఆర్ఎస్ పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 22 మంది రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరమే కాకుండా పేదలకు అండగా నిలిచే పనులు చేపడుతున్నట్లు ముస్తఫా హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజుద్దీన్ అహ్మద్ ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవీందర్ సింగ్, తాహేర్ బాండ్, అబ్దుల్ ఖదీర్, సునీల్ ప్రసాద్, నాగయ్య, ఇసుఫ్ ఖాన్,జగదీష్ మరియు యువకులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు

# సెకండ్ ఏ.ఎన్.ఎం.లను బే షరతుగా పర్మినెంట్ చేయాలి





**అక్షర విజేత నర్సింహులపేట :**

రాష్ట్రవ్యాప్తంగా గత 24 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ప్రాతి పాదికన సేవలందిస్తున్న ఏ.ఎన్. ఎం.లకు సమాన పనికి సమాన వేతనం అందజేయాలని, సెకండ్ ఏ.ఎన్.ఎం.లకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా రెగ్యులరైజ్ చేయాలని, సర్వీస్ వెయిటేజీ 50 మార్కులు ఇవ్వాలని వయోపరిమితి ఎత్తివేసి ఎక్స్ గ్రేషియా ప్రకటించిఆరోగ్య భీమా కల్పించి,జనాభా ప్రాతిపాదికన సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు సోమవారం దంతాలపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎంలు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ డి.ఎం.హెచ్.లకు వినతి పత్రాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమారి,విజయ, నిర్మల సుమతి,నాగలక్ష్మి సుభద్ర కమల ఆరోగ్య ఈశ్వరమ్మ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# అటవీ సందర్శిత ప్రాంతాలలో దివీస్ సేవా కార్యక్రమాలు

**అక్షర విజేత అరకులోయ :**

ప్రముఖ పర్యటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకు లోయలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న నిర్వహణలో ఉన్న సందర్శిత ప్రాంతాల వద్ద ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ దివీస్ సేవ కార్యక్రమం ప్రారంభించింది. సుమారు 29 లక్షల 50వేల రూపాయలతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న నిర్వహణలో ఉన్న సందర్శనీయ ప్రాంతాల వద్ద ప్రకృతి జల ప్రసాదం పేరుతో శుద్ధి నీటి యంత్రాలను ప్రారంభించింది. ఈ ప్రకృతి జల ప్రసాదం యూనిట్ లను పాడేరు జిల్లా అటవీ శాఖ అధికారి పి.వి. సందీప్ సందీప్ రెడ్డి దివీస్ సంస్థ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. అటవీ శాఖ నేతృత్వంలో నిర్వహణలో ఉన్న అంజోడా, అరకు పీనరి,అరకు అటవీ శాఖ ప్రధాన కార్యాలయం,మరడగూడ ఏకో టూరిజం ప్రాజెక్టు,చిలకలగడ్డ ఏకో పార్కు నందు ఈ జల ప్రసాద యూనిట్లను దివీస్ సంస్థ ప్రారంభించింది. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి పీవీ సందీప్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలలో జల ప్రసాదం ప్రాజెక్టులను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు దివిస్ సమస్త సహకరించడం అభినందనీయమన్నారు. అరకు లోయ సందర్శిత ప్రాంతాలలో పర్యాటకులు ఇకపై శుద్ధి జలాలను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలరని ఆయన ఆకాంక్షించారు. దివిస్ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి జల ప్రసాదం ప్రాజెక్టుల ద్వారా శుద్ధి నీటిని అందించడమే కాకుండా పర్యాటకులు ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలన్న సంకల్పాన్ని పెట్టుకొని వారికి అన్ని విధాలుగా అవగాహన పరచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్లాస్టిక్



వాడకాన్ని అరికట్టడం కూడా దివీస్ సంస్థ ముందు ఉంటుందని ఆయన తెలియజేశారు. దివిస్ సంస్థ ఎండి మురళి ఆశయం కూడా అదేనని ఆయన ఆశయ సాధన కోసం తామంతా నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. జల ప్రసాదం ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిన బాధ్యత అటవీ శాఖ అధికారులదేనని ఆయన స్పష్టపరిచారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అదనపు అధికారి ఉమామహేశ్వరి, అరకులోయ అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనివాస్, దుర్గాప్రసాద్,పీనరీ మేనేజర్ శేఖర్,ఇతర అధికారులు సిబ్బంది,దివిస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం






**-దేశ భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపైనే ఉంది.**


**-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

అక్షర విజేత, ములుగు ప్రతినిధి:

ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ప్రథమ లక్ష్యంమని, దేశ భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపైనే ఉందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఏటూరు నాగారం లోని గిరిజన భవనం లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,క్షేత్రస్థాయి లో ఎన్నో కష్టనష్టాలకోర్చి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువుల కు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని, ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్, ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని, మీ సమస్యలను కూడా మా మేనిఫెస్టో లో పెట్టడం జరిగిందనీ, ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని అన్నారు నిరంతరం ఏదో ఒక పనిలో తలమునకలవుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాల ఆరోగ్య సంరక్షణ ముఖ్య ఉద్దేశం తో మహిళాభివృద్ధి %ఽ% శిశు సంక్షేమ శాఖ , గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో ముందుగా మన జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల నుండి బయట పడవచ్చని అన్నారు. రోగం వచ్చాక బాధపడేకన్నా రాకముందే దాన్ని నివారించడం చాలా ముఖ్యమని అన్నారు. తినే తిండి, త్రాగే నీరు ఇలా మనిషి తీసుకుంటున్న ప్రతీ పదార్థం లో కల్తీ ఉండటంతో ప్రమాదకరమైన క్యాన్సర్లు వస్తున్నందున ప్రజలంతా నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని మాత్రమే తీసుకో వాలని సూచించారు. ఎంత ఉత్సాహంగా పనిచేయాలన్నా సరైన ఆరోగ్యం లేనిదే సాధ్యం కాదు కావున, ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనిషి ఏ లక్ష్యాలు సాధించాలన్నా, ఎంత ఉన్నతంగా ఎదగాలన్నా, ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమైనదని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఆరోగ్యంగా ఉంటేనే ఎదిగే పిల్లలు సైతం చక్కగా ఏ పోషకాహార లోపం లేకుండా ఎదుగుతారని, అలాగే ఆట, పాటలు, క్రమ శిక్షణతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకుంటారని తద్వారా దేశం కూడా ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని దశల వారీగా మహిళా సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లకు గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, మంత్రి వర్యులు సీతక్క రాష్ట్రం లోనే మొదటి సారిగా ములుగు జిల్లాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. ఒక డాక్టర్ గా నాకు ఈ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, మహిళలు కుటుంబ బాధ్యతలు, ఇతరపనుల్లో హడావిడిగా ఉంటూ, ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల సాధారణ ఇన్ఫెక్షన్లు కాస్తా నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాద కరమైన క్యాన్సర్లుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. అలాంటి సందర్భంలో గర్భసంచి తొలగించాల్సి వస్తుందని, రొమ్ములో కణితులు, ఇతర ఏమైనా ఇబ్బందులుంటే వాటిని కూడా నిర్లక్ష్యం చేస్తే అవి రొమ్ము క్యాన్సర్ గా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతీ మహిళ తప్పకుండా ఇలాంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో ఎన్నో రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతీ అంగన్వాడీ టీచర్ , ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలని ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. వాస్తవానికి జిల్లా కేంద్రం లో నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల కార్యక్రమం గా పొడిగిస్తూ 2వ రోజు ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు దూర భారంగా భావించి ఇబ్బంది పడవద్దనే సదుద్దేశంతో మంత్రి గారి సూచనమేరకు 2వరోజు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏటూరునాగారం లో ఐటీడీఏ గిరిజన భవన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు చేయించుకోవడానికి ఎలాంటి సందేహాలు వద్దని, సమస్యను ముందుగానే గుర్తిస్తే మంచి చికిత్సలు తీసుకొని ప్రాణాపాయ స్థితి నుండి బటపడవచ్చని సూచించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో నేడు క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా ప్రాకుతున్న ఈ రోజుల్లో పేదరికంలో ఉన్న చాలామంది మహిళలు సరైన ముందస్తు పరీక్షలు లేని కారణంగా మృత్యువాత పడే ప్రమాదం ఉన్నదని గమనించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమాజంలో మా వంతు భాద్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాల నే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రమంలో మంత్రివర్యులు రాష్ట్రం లో అత్యధికంగా మహిళా సిబ్బంది పనిచేస్తున్న అంగన్వాడీల్లోని టీచర్లు, ఆయాలకు మా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాలు ములుగు జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారని, అందులో భాగంగానే మా వంతు భాద్యతగా ఈ కార్యక్రమాన్ని ఈ మారుమూల ప్రాంతమైన ఏటూరునాగారం లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం శిబిరంలో నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ తప్పనిసరిగా పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో తెలంగాణ రాష్ట్ర మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. నిన్న ములుగులో జరిగిన శిబిర%శీ% ఎంతో విజయ వంతంగా ముగిసిందని భారీ సంఖ్యలో టీచర్లు ,ఆయాలు ఈ కార్యక్రమానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. నేను ఈ మహా యజ్ఞం లో భాగస్వామిని అయినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను. అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై ప్రత్యేక ప్రేమ, అభిమానంతో మంత్రివర్యులు సీతక్క ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి కి అలాగే జిల్లా కలెక్టర్ కి, మన జిల్లాలోని అందరూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పి కోఆప్షన్ మెంబర్ వలియా బీ, వెంకటాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏటూరునాగారం సిడిపిఓ లు ప్రేమలత, మల్లీశ్వరి, గ్రేస్ సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు, మెడికల్ టెక్నీషియన్లు, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు,సఖి, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వాన్ని కమ్మిన కట్టుకథలను ఛేదించే 'యోధ'






పితృస్వామ్య సమాజం మాతృత్వాన్ని చాలా గ్లోరిఫై చేసింది. పిల్లలను కనడం వేరు, మాతృత్వం వేరు. కానీ సమాజం ఈ రెండిటినీ ఒకే కోణంలో చూస్తుంది. పిల్లలను కనడానికి అనువుగా స్త్రీకి ఉన్న శారీరక నిర్మాణాన్ని అలుసుగా తీసుకున్న పురుషుడు పిల్లలను పెంచే బాధ్యతను కూడా స్త్రీ పైన మోపాడు. ఆడపిల్ల పెరుగుతున్న క్రమంలోనే మాతృత్వం లోని గ్లోరిఫికేషన్ వలన తనకు తెలియకుండానే పిల్లలను కనడంతోపాటు వాళ్ళను పెంచడం కూడా తన బాధ్యతగా భావిస్తుంది. చాలామంది స్త్రీలు పిల్లల పెంపకం బాధ్యత తమదే అని అనుకోవడానికి ఈ కండిషనింగ్ కారణం. ఇలాంటి నేపథ్యంలో మాతృత్వం కాన్సెప్ట్ మీద భండారు విజయ తన సంపాదకత్వంలో 'యోధ' పేరిట ఒక కథా సంకలనాన్ని తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెతో ముఖాముఖి.

**రచయిత అయిన మీకు ప్రచురణ రంగంలోకి రావాలన్న ఆలోచన ఎలా వచ్చింది?**

ప్రథమంగా నేను రచయితను. ఒక మహిళా రచయితగా సమాజంలో వివక్షకు గురౌతున్న స్త్రీల పట్ల ఒక లోతైన అధ్యయనం చేస్తూ ఉంటాను. అలాగే మహిళా హక్కుల కార్యకర్తగా స్త్రీలను అనేక విషయాలలో ఎడ్యుకేట్ చేయాలన్న దృఢ సంకల్పం నాకు ఉంది. చిన్నప్పటి నుంచి నాకు ఇతర స్త్రీల కన్నా భిన్నంగా, కొత్తగా ఏదైనా ప్రయోగాలు చేయడం అంటే చాలా ఇష్టం. ఆ భిన్న వ్యక్తీకరణ నుంచి వచ్చిందే ఈ ప్రచురణ కర్త హోదా. ఒకప్పుడు రచయితలు రాసిన ఏ పుస్తకాలనైనా ప్రచురించాలంటే ప్రముఖ ప్రచురణ సంస్థలు చాలా ఉండేవి. అలాంటి పేరున్న సంస్థలు ఇప్పుడు ఎక్కడా కనబడటం లేదు. కొత్తగా కొన్ని ప్రచురణ సంస్థలు వచ్చినప్పటికి, వాటికి కొన్ని పరిమితులు (ఆర్థిక, హార్దిక) ఉండడం వలన వాటి జోలికి రచయితలు వెళ్ళలేకపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రచయితలు తమ పుస్తకాలను తామే ప్రచురణ చేసుకునే ట్రెండ్ ఎక్కువైంది. నేను 1984లో 'దీపిక', 2016లో 'తడియారని దుఃఖం' కవితా సంపుటాలను నా మిత్రుల ప్రచురణ సంస్థల ద్వారా ప్రచురించాను. 2015లో వరంగల్ మిత్రులందరం కలిసి 'రుద్రమ' ప్రచురణ సంస్థను స్థాపించాము. ఆ సంస్థలో నేను సహసంపాదకు రాలిగా 7, 8 పుస్తకాలకు పని చేసాను. 2017లో రుద్రమ ప్రచురణల నుంచి నేను బయటకు వచ్చి, 2018లో హస్మిత ప్రచురణ సంస్థను స్థాపించాను. మొదట్లో నా పుస్తకాలను మాత్రమే ప్రచురించాను. తర్వాత రచనలను ముద్రించుకోవడంలో నానా అవస్థలు పడుతున్న రచయితలకు నా సంస్థ ద్వారా అవకాశం ఇస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. అందులో భాగంగా 2023లో 'స్వయంసిద్ధ' ఒంటరి మహిళల జీవన గాథల పేరిట 40 మంది కొత్త, పాత రచయితలను కలుపుకొని వారితో కొత్త కథలు రాయించి ఒక కథా సంకలనాన్ని విజయవంతంగా తీసుకొని వచ్చాను. ఆ పుస్తకం ఏడాదిలోనే ద్వితీయ ముద్రణ కూడా వచ్చింది. అదే ఉత్సాహంతో ఇప్పుడు 'యోధ' మాతృత్వం భిన్నవ్యక్తీకరణల పేరిట తీసుకు వచ్చాను.

**మాతృత్వం కాన్సెప్ట్ మీద కథా సంకలనం తీసుక రావాలన్న ఆలోచన ఎలా వచ్చింది?**


ఒంటరి మహిళలుగా స్త్రీలు ఈ సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను క్రోడీకరించి, వారి విజయ గాథలను 'స్వయం సిద్ధ' రూపంలో కథా సంకలనంగా తెచ్చాము. ఒంటరితనం తరువాత స్త్రీలు సమాజంలోను, కుటుంబంలోను ఎక్కువగా ఎదుర్కొనే ముఖ్య మైన సమస్య శారీరక హింస, అందులో ఒక భాగమే మాతృత్వం. ఆ హింసను పరోక్షంగా బలపరిచేది పితృస్వామిక వ్యవస్థ, దాని భావజాలం. ఆ భావజాలం స్త్రీలకు బానిసత్వాన్ని ఇంజెక్ట్ చేసింది. కుటుంబంలో తల్లి స్థానాన్ని గ్లోరిఫై చేస్తూ అనేక విధాలుగా స్త్రీలపై అధికారాన్ని మనువాదం స్థిరపరచుకుంది. ముఖ్యంగా స్త్రీలు మాతృత్వం పేరిట కుటుంబంలో అనేక రూపాల్లో వివక్ష, అణచివేత లతోపాటు వివిధ మానసిక, శారీరక హింసలకు లోనుకా వడం నన్ను బాగా కలవర పరచిన విషయం. మాతృత్వం అనేది ఒక భ్రమ మాత్రమే అనేది నా నమ్మకం. పితృస్వామిక భావజాలం మాత్రం 'మాతృత్వం' అనే అంశాన్ని స్త్రీల చుట్టూ మెలికలు తిప్పుతూ అనేక కట్టుకథలను అల్లి, ఇంకా నమ్మించే ప్రయ త్నం చేయడం దురదృష్టకరం. మాతృత్వం స్త్రీలను జీవితాంతం నిద్ర పుచ్చే ఒక మత్తుమందు లాంటిది. దానిని గ్లోరిఫై చేయ డమే ఈ సమాజ ఉద్దేశం. అన్ని భావనల లాగా మాతృత్వం, తల్లితనం అనేది ఒక మానసిక భావన మాత్రమే అన్నది 80వ దశకం నుంచి స్త్రీవాదులు చేస్తున్న వాదనే. స్త్రీ పురుషుల సమానత్వం కోరుకుంటున్న సమాజ పరిణామ క్రమంలో వంటిల్లూ, పిల్లల బాధ్యతా కేవలం స్త్రీలదే అని వాదించడం మూర?త్వం. చలం ఏనాడో చెప్పాడు. స్త్రీకి మెదడు ఉంది, దానికి ఆలోచన ఉంటుంది అని. ఆ ఆలోచన లోంచి పుట్టిందే 'యోధ'. ముందుగా 'మాతృత్వం %-% విభిన్న కోణాలు' పేరిట ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశాను. అందులో దాదాపు 70 మంది రచయిత్రులు పాల్గొన్నారు. ఆ సదస్సులో మాట్లాడిన వక్తల ఆలోచనల నుండి 70మంది రచయితలు కథలు రాశారు. అందులో 53 మంది రచయితల రచనలు మాత్రమే ఈ సంకలనంలో చోటు చేసుకున్నాయి.మాతృత్వం కాన్సెప్ట్‌తో వచ్చిన కథా సంకలనానికి 'యోధ' అని పేరు పెట్టడంలో ఉద్దేశ్యం?'యోధ' అంటేనే పోరాట పటిమ కలిగి ఉండడం. ప్రతి విషయం లోనూ పోరాటం తర్వాతే విజయం ఉంటుంది. ప్రతి మనిషి రోజువారీ జీవితంలో కూడా అనేక పోరాటాలు చేయాల్సి ఉంటుంది. అది హద్దుల కోసం కావచ్చు, హక్కుల కోసం కావొచ్చు, మరే విషయంలోనైనా కావచ్చు. అలాగే కుటుంబంలో ప్రతి స్త్రీ ఎన్నో పోరాటాలు చేస్తేనే అనుకున్నది సాధించగలుగుతుంది. శతాబ్దాలుగా స్త్రీలపై నిత్యం పడుతున్న అదనపు భారం మాతృత్వం. అమ్మ అనిపించుకుంటేనే ఆడజన్మ సార్థకం అన్న నానుడి, పితృస్వామిక భావజాలం కలగలిపి స్త్రీలను కుటుంబ వ్యవస్థలో కట్టు బానిసలుగా మార్చివేసాయి. ఆ బానిసత్వం వెనుక ఉన్న కుట్రలను చదువుకున్న నేటి ఆధునిక స్త్రీలు గుర్తెరిగారు. మాతృత్వం అన్న దానిలో ప్రత్యేకత ఏమీ లేదనీ, అన్ని అనుభూతుల లాగే అదీ ఒక అనుభూతి అనీ తెలుసుకున్నారు. సమాజంలోనూ కుటుంబం లోనూ పురుషులతో ఏ సమానత్వ హక్కునైతే ఈనాడు స్త్రీలు కోరుకుంటున్నారో, అదే సమాన బాధ్యతను పిల్లల పెంపకం, వారి ఆలనా పాలనా విషయంలో కూడా అడుగుతున్నారు. ఆడవాళ్ళ భ్రమలు తొలగిపోయి మాతృత్వం అనేది స్త్రీ పురుషులిద్దరూ కలిసి మోయాల్సిన బాధ్యత అని ఇప్పుడు ఎలుగెత్తి అంటున్నారు. మాతృత్వం మాటున దాగిన దగాకోరుతనాన్ని ఒకవైపు నిలదీస్తూ మరోవైపు అందులోని డొల్లతనాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పురుష స్వామ్యంతో పోరాడుతున్నారు. అందుకే వారిని నేను 'యోధ'లుగా చూస్తున్నాను. అందుకే 'యోధ' అనే పేరును మాతృత్వం భిన్న వ్యక్తీకరణలకు సూచనగా పెట్టాను.

# వాళ్ళూ మనమూ ఒకటే!

**-కాలం తెస్తున్న మార్పులను కథానిక నమోదు చేసినంత ప్రభావశీలంగా మరో ప్రక్రియ చేయలేదు. తక్షణ ప్రాముఖ్యం ఉన్న అంశాన్ని పాఠకుని దృష్టికి తెచ్చే కాల్పనిక ప్రక్రియ కావటం వల్ల కథానిక...**








వాళ్ళూ మనమూ ఒకటే! కాలం తెస్తున్న మార్పులను కథానిక నమోదు చేసినంత ప్రభావశీలంగా మరో ప్రక్రియ చేయలేదు. తక్షణ ప్రాముఖ్యం ఉన్న అంశాన్ని పాఠకుని దృష్టికి తెచ్చే కాల్పనిక ప్రక్రియ కావటం వల్ల కథానిక సాహిత్య రంగంలో తొందరగా నిలదొక్కుకుంది. పరిమిత పాత్రలతో, సంఘటనలతో, సన్నివేశాలతో ఆయా రచయితలు సృష్టించే కాల్పనిక ప్రపంచం లోకి పాఠకుడ్ని తీసుకు వెళుంది. పాత్రల ప్రపంచాన్ని పాఠకుల ప్రపంచంతో సమన్వయం చేస్తుంది. మంచి భాషా శైలులు, సంవిధాన శిల్పం కథానికను బలోపేతం చేస్తాయి. సత్యాన్నీ తాత్వికతనూ జీవితంతో మేళవించి గొప్ప రచయితలు రాసిన కథానికలు పాఠకుల స్థాయిని పెంచుతాయి.సీనియర్ జర్నలిస్ట్ పి.వి. సూర్యనారాయణ మూర్తి ఉర్దూ భాషలో బాగా కృషి చేసి, తనకు నచ్చిన ఉర్దూ సాహిత్యాన్ని, ముఖ్యంగా కథానికలను, తెలుగు లోకి అనువదించి 'మెహక్ హైదరాబాదీ' అన్న కలం పేరుతో ప్రచురిస్తున్నందుకు అభినందించక తప్పదు. ఆయన ఇప్పటిదాకా పది పుస్తకాలను అనువదించారు. వీటిలో జిలానీ బానూ కథలు రెండు సంపుటాలు, సాదత్ హసన్ మంటో కథలు రెండు సంపుటాలు, అమృతా ప్రీతమ్ నవల 'పింజర్', మఖ్దూమ్ మొహియుద్దీన్ వివాదాస్పద రచన 'హైదరాబాద్' మొదలైనవి ఉన్నాయి. జర్నలిస్ట్‌గా 2021లో రిటైరైన తర్వాత అవిశ్రాంతంగా చేస్తున్న సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం వారిని ఉన్నత విద్యా శాఖ లోని ఉర్దూ భాషాభివృద్ధి జాతీయ మండలి సభ్యులుగా నియమించింది. ఇది ఒక అనువాదకునికి లభించిన అరుదైన గౌరవం.'మెహక్ హైదరాబాదీ' ఇరవై రెండు ఉర్దూ కథానికలను ఉర్దూ మూలం నుంచి తెలుగులోకి అనువదించిన కథా సంకలనం పేరు 'గుల్‌దస్త'. ఈ పుస్తకంలోని కథల అనువాద కార్యక్రమంలో ఒక పరిశోధనాత్మక దృక్కోణం సూత్రం లాగా ఇమిడి ఉంది. అది%-% "ఇక్కడి హిందువుల జీవితాలపై ముస్లిం రచయితలు ఎలాంటి కథలు రాశారు?" అన్నది. ఇదొక అన్వేషణ.

అనువాదకుడు ఈ రెండు భాషల మధ్య సరికొత్త వంతెన వేస్తున్నాడు. దీన్ని ఉర్దూ సాహితీ మిత్రులు కూడా అనుసరిస్తే రెండు భాషల సాహిత్యం సుసంపన్నమవుతుంది. రషీద్ కురేషీ 1938లో రాసిన కథ 'వితంతువు' (బేవా). భర్త చనిపోయిన తర్వాత సాటి స్త్రీల మధ్య కూడా ఒక అస్పృశ్యగా బతకటం యుక్త వయసులో ఉన్న షీలాకు దుర్భరమైపోతుంది. కూతుళ్ళ విషయంలో ఒక రకంగా, కోడళ్ళ విషయంలో మరో రకంగా ప్రవర్తించే నోరున్న అత్తలకు హిందూ సమాజంలో దాదాపు ప్రతి ఇల్లూ కేంద్రమే. ఈ అత్త కూడా షీలాను ఇంట్లో నుండి గెంటేస్తుంది. షీలాకు సవతి తల్లి రంపపు కోత భరించక తప్పలేదు. ఈ దశలో యువకుడైన శంకర్ అనే ట్యూషన్ మాస్టారితో పరిచయం ఆమెకు ఒక వరమూ, శాపమూ కూడా. శంకర్ అనే వ్యక్తి పరిధి లోకి ఆమె జీవితం కుంచించుకు పోయింది. అతని ప్రేమ ప్రతిపాదన వల్ల ఆమె ఆలోచనలు పెళ్ళి వైపు మళ్ళాయి. కానీ అతడు ఈ వితంతువును వదిలేసి ఒక కన్యను పెళ్ళాడతాడు. దీంతో కథ విషమ స్థితికి చేరుకుంది. మూడు కోణాల ప్రేమకథ ఒక ప్రాణాన్ని బలి తీసుకుంటుందన్న సూత్రం ప్రకారం షీలా ఈ లోకం నుండి నిష్క్రమిస్తుంది. చనిపోయిన భర్త, అత్త, సవతి తల్లి, శంకర్, శంకర్ భార్య %-% ఈ ఐదుగురితో మారుతూ వచ్చిన సంబంధాల దృష్ట్యా సంఘర్షణకు లోనైన స్త్రీ షీల. ఈ సంఘర్షణను చిత్రించిన తీరులో రచయిత సమర్థత కనిపిస్తుంది. ఒక్కోసారి ఒక సంఘటన సహజ పరిణామ క్రమంలో పతాక స్థాయిని అందుకుంటున్న ఘట్టంలో దాని నిర్వహణ చేతగాని కథకులు చేతులెత్తేస్తుంటారు. ఈ కథానికలో ఆ లోపం కనిపించదు. ఇది స్త్రీ కోణం నుంచి కథనం చేయబడ్డ కథానిక.హిందూ సమాజంలో వితంతువుల సమస్య మతంతో ముడిపడి ఉన్న అంశం. ముస్లిం సమాజంలో వితంతు సమస్య లేదనే చెప్పవచ్చు. తమ మతంలో లేని వితంతు సమస్య హిందూ సమాజంలో ఎట్లా ఉందో తమ పాఠకులకు తెలియజేయాలన్న ఆసక్తి నాటి ఉర్దూ రచయితలకు ఉండటం సహజం.'ఉప్పెన' (సైలాబ్) కథానికను కదీన్ జమాం 2005లో రాశాడు.

కథానాయిక నళిని పెళ్ళీడుకు వచ్చేసరికి ఒక నేపథ్యం ఏర్పడిపోయింది. ఆమెకు విష్ణుమూర్తి పట్ల ఎనలేని భక్తి శ్రద్ధలు ఏర్పడ్డాయి. ఒక రోజు పెద్ద తుఫాను వచ్చింది. సముద్రం చెలియలికట్ట దాటింది. నళిని, ఆమె భర్త పిల్లలను ఎత్తు కొని ఆత్మరక్షణ కోసం బయలు దేరారు. ఇంత ఆపదలో కూడా బరువైన విష్ణుమూర్తి విగ్రహాన్ని తనతోపాటు తెచ్చుకోవటం నళిని మరిచిపోలేదు. విగ్రహం సముద్రంలో జారిపడిపోయింది! వారు సురక్షితంగా గమ్యం చేరుకున్నారు. ఈ కథలో అంతఃసంఘర్షణకు భౌతిక పరిస్థితులు కారణమయ్యాయి. విష్ణుమూర్తి తాను సముద్రంలో మునిగిపోయి తమను కాపాడాడన్న భావన కూడా నళినికి దుఃఖ హేతువే. ఆమె భక్తిప్రపత్తులు విగ్రహాన్ని ఆశ్రయించే ఉన్నాయి. ముస్లిం సమాజంలో లేని విగ్రహారాధన హిందువుల విశ్వాసాలలో ప్రధాన భాగం. దీన్నే రచయిత ఈ కథానికలో తుఫాను ద్వారా చిత్రించాడు.ఫాతిమా తాజ్ అన్న రచయిత్రి 2002లో రచించిన 'జీవిత చక్రం' (జీవన్ ధారా) కూడా విగ్రహారాధనకు సంబంధించిన కథే. ఇందులోని కథానాయిక పట్ల రచయిత్రి ప్రదర్శించిన గౌరవం, సానుభూతి పాఠకుడ్ని ఆకట్టుకుంటాయి. మరికొన్ని ఇతర కథల్లో కూడా హిందువుల మత సాంస్కృతిక మనోవ్యవస్థను గౌరవంతో దర్శించే శక్తి తమకు ఉందని ఉర్దూ రచయితలు నిరూపించుకు న్నారు. అంతరాంతరాల్లో లౌకికవాదం బలపడుతున్నదనటానికి ఇది సూచిక.ఏ మతం వారి జీవితానికైనా ఆర్థిక శక్తే కేంద్రం. ఈ కేంద్రం చుట్టూ తిరిగే జీవితాలలో ఎంతో సమానత్వం, కొంత భిన్నత్వం ఉంటాయి. 'గుల్‌దస్త' కథలు ఈ సత్యాన్నే చెప్తున్నాయి. ఇక అనువాద విషయానికి వస్తే%-% మూల విధేయ పద్ధతికి చదివించే గుణం తోడైతే అనువాదకుని కృషి సార్థకమవుతుంది. మెహక్ హైదరాబాదీ కృషి సార్థక కృషి అని 'గుల్‌దస్త' పరిమళాలు చాటి చెప్తున్నాయి.